

CALL 181 WOMEN HELPLINE
ADVICE • RESCUE • COUNSELING

‘181 హెల్ప్‌లైన్’ లోగో

మహిళలకు భద్రత
మరింత చేరువ

- అమల్లోకి వచ్చిన ‘181’ మహిళా హెల్ప్‌లైన్ నంబర్
- రహస్యంగా విచారణతో పాటు మహిళలకు భరోసా
- పర్యవేక్షించనున్న మహిళాభివృద్ధి, స్త్రీ, శిశుసంక్షేమశాఖ

4

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
సిద్దిపేట
20
గురువారం 24 ఆగస్టు 2017




ఆంధ్రప్రదేశ్ నుంచి గొర్రెలు కొనుగోలు చేసి ఇక్కడికి తీసుకొస్తుంటే.. మరోవైపు ఇక్కడి గొర్రెలను మహారాష్ట్రతో పాటు ఆంధ్రాప్రాంత దళారులు తరలిస్తున్నారు. సబ్సిడీ గొర్రెల పథకం కొంతమంది దళారులకు బంగారు పథకంలా మారిందనడానికి ఇదే నిదర్శనం. జిల్లాలోని పలు గ్రామాల్లో ఈ దళారులు రంగప్రవేశం చేసిన సంఘటనలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి.

- ఆంధ్రజ్యోతి ప్రతినిధి, సిద్దిపేట


మన గొర్రెలు మాయం



ఆంధ్రా ప్రాంతానికి లారీలో తరలుతున్న గొర్రెలు



చిక్కిపోయిన గొర్రె



రూ. 6వేలకు విక్రయించిన గొర్రె

- జిల్లాలో మహారాష్ట్ర, ఆంధ్రా దళారుల రంగప్రవేశం
- ఇక్కడి గొర్రెలు కొనుగోలు చేస్తున్న వైనం
- తక్కువ ధరకు కొని.. మళ్లీ మనకే విక్రయం
- 21 గొర్రెలకు రూ. 85వేల వరకు చెల్లింపు
- సహకరిస్తున్న ఈ ప్రాంత వాసులు
- పర్యవేక్షణ చేయని అధికారులు

5



మట్టితో చేసిన వినాయక ప్రతిమలతో విద్యార్థులు

మట్టి గణపతి
ప్రకృతి బహుమతి


- ప్రజల్లో ఇప్పుడిప్పుడే కలుగుతున్న చైతన్యం
- పలు పాఠశాలల్లో మట్టి విగ్రహాల తయారీ
- పర్యావరణహితం కోరుతున్న జనం

▶ సెంటర్ స్ప్రెడ్‌లో

వినాయక మండపాల వద్ద
డీజేలు నిషేధం

- సిద్దిపేట రూరల్ సీఐ సైదులు

5



‘ఆత్మ ’లోగో

‘ఆత్మ’పై నీలినీడలు

- ప్రభుత్వం నుంచి నిధులు కరువు
- సిబ్బంది కొరతతో నిలిచిన కార్యక్రమాలు, అలంకార ప్రాయంగా కమిటీలు
- సాంకేతిక పరిజ్ఞానానికి దూరంగా కమిటీలు

5



(ఫైల్)

మద్యాన్ని ఎంఆర్‌పీ కంటే ఎక్కువకు

విక్రయిస్తే కేసులే



• చంద్రయ్య, సంగారెడ్డి జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్

ఇంటర్వ్యూ

సంగారెడ్డి అర్బన్ : జిల్లాలోని వైన్ షాపుల్లో ఎంఆర్‌పీ కంటే ఎక్కువ రేటుకు మద్యం విక్రయిస్తే దుకాణ యాజమానులపై కేసులు నమోదు చేస్తామని సంగారెడ్డి జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఎ.చంద్రయ్య హెచ్చరించారు. పలు విషయాలపై ఆయన ఆంధ్రజ్యోతితో ప్రత్యేకంగా మాట్లాడారు.

జిల్లాలో ఎన్ని వైన్‌షాపులున్నాయి? అధిక ధరలకు మద్యం విక్రయించిన దుకాణాలపై ఎన్ని కేసులు నమోదు చేశారు?

జిల్లాలో 83 వైన్ షాపులున్నాయి. ఇటీవల పటాన్‌చెరు, నారాయణఖేడ్ ప్రాంతంలో అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్నట్లు మా దృష్టికి వచ్చిన నేపథ్యంలో నాలుగు కేసులు నమోదు చేశాం.

జిల్లా పరిధిలో ఎన్ని కల్లు దుకాణాలున్నాయి? వాటిలో ఎన్నింటికి అనుమతులున్నాయి?

జిల్లా పరిధిలో 209 సొసైటీలున్నాయి. వాటిలో 324 కల్లు దుకాణాలున్నాయి. వీట్నన్నంటికీ అనుమతులున్నాయి.

జిల్లాలో గుడుంబా, సారా కదలికలు ఏమైనా ఉన్నాయా? నిర్మూలనకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

దాదాపు జిల్లాలో వందశాతం పూర్తిగా నిర్మూలించాం. ఇందుకోసం ప్రజల్లో అవగాహన సదస్సులు, ముమ్మర దాడులు నిర్వహిస్తున్నాం.

గ్రామాల్లో బెల్టు షాపులు జోరుగా సాగుతున్నాయని ఆరోపణలున్నాయి? వీటి నిర్మూలనకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

ఇటీవల జిల్లాలోని ఆయా గ్రామాల్లో బెల్టు షాపులున్న సమాచారం మేరకు దాడులు చేసి 12 కేసులు నమోదు చేశాం. ఫిర్యాదులు ఏమైనా వస్తే కఠిన చర్యలతోపాటు బైండోవర్ చేస్తాం.

జోనల్ వ్యవస్థ రద్దుతో నష్టం



• సత్యనారాయణ, తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయీస్ అధ్యక్షుడు

సంగారెడ్డి అర్బన్ : జోనల్ వ్యవస్థ రద్దు చేయడం వల్ల వైద్య ఉద్యోగుల తీవ్ర నష్టం ఏర్పడుతుంది. వైద్య ఆరోగ్య శాఖలో జోనల్ క్యాడర్ అయిన హెచ్‌ఈవో, స్టాఫ్‌నర్సు, సీనియర్ అసిస్టెంట్, హెచ్‌ఈ, ఆప్తమాలిక్ అసిస్టెంట్, ఏపీఎంవో, హెచ్‌ఎస్(ఎం)(ఎఫ్) పీహెచ్‌ఎస్ అధికారులకు నష్టం వాటిల్లే పరిస్థితి ఉంది. ఉమ్మడి రాష్ట్రంలో మూడంచెల ఉద్యోగ వ్యవస్థ అయిన రాష్ట్ర, జోనల్, జిల్లా విచ్ఛిన్నమైంది. పరిపాలన సౌలభ్యం కోసం 10 జిల్లాలను 31 జిల్లాలు చేసిన మాదిరిగానే జోన్‌లను 6 నుంచి 8 దాకా ఏర్పాటు చేయాల్సిన అవసరముంది. పరిపాలన సౌలభ్యం కోసం పంచాయతీరాజ్‌లో కొనసాగుతున్న మూడంచెల వ్యవస్థ అయిన జిల్లా పరిషత్, మండల పరిషత్, గ్రామ పంచాయతీల మాదిరిగానే మూడంచెల వ్యవస్థ కొనసాగించాలి.

ఉద్యోగపర్వం

భక్తుల కొంగుబంగారం దుర్గమ్మ

• సంగారెడ్డిలోని నలందానగర్‌లోని ఆలయం ప్రత్యేకత



సంగారెడ్డి అర్బన్ : సంగారెడ్డి పట్టణంలోని నలందానగర్‌లో ప్రసిద్ధిగాంచిన దుర్గమ్మ మాత భక్తుల కొంగు బంగారమై విరాజిల్లుతోంది. కొనేళ్ల నుంచి అమ్మవారికి నిత్యం పూజలు కొనసాగుతున్నాయి. ఇక్కడ ఆషాఢ మాసంలో బోనాల ఉత్సవాలు వైభవంగా సాగుతాయి. అలాగే బోనాల ఊరేగింపుతో పాటు పోతురాజుల విన్యాసాలు అంగరంగవైభవంగా సాగుతాయి. అమ్మవారిని దర్శించుకుంటే అంతా శుభమే కలుగుతుందని భక్తుల నమ్మకం. అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటే ఆయురారోగ్యాలు లభిస్తాయని భక్తుల నమ్మకం. సంగారెడ్డి పట్టణంతో పాటు జిల్లాలోని ఆయా ప్రాంతాల నుంచి భక్తులు ఇక్కడి తరలివస్తుంటారు.

భక్తి

భూమి కొంటున్నారా..

ఈ విషయాలు తెలుసుకోండి

జీవితం మొత్తం సంపాదించిన సొమ్ముతో కొందరు ఎంతో కొంత వ్యవసాయ భూమి కొనుగోలు చేయాలనుకుంటారు. అయితే భూమిని కొనుగోలు చేసే ముందు ఈ దిగువ రెవెన్యూ రికార్డుల్లో నమోదైన వివరాలు పరిశీలించి వివాద రహితమని నిర్ధారించుకున్నాక భూమిని కొనుగోలు చేయాలని సూచిస్తున్నారు నిపుణులు.

\- సదాశివపేట

తెలుసుకుందాం



రికార్డు పేరు	
1. సేత్వార్	**స్టెప్-1** 1. సేత్వార్‌లో భూమి వివరాలు, ఖాతాదారునిగా, పట్టాదారు కాలంలో ఎవరైనా రైతు పేరు నమోదైన్నట్లయితే ఈ భూమిని పట్టాభూమిగా పరిగణించవచ్చు. 2. సర్వే నంబరుకు ఎదురుగా భూమి వివరాల్లో గైరాన్ లేదా అనుభవదారుని కాలంలో ప్రభుత్వం, పరంపోగు, బంచెరాయి అని నమోదై ఉంటే సర్వే నంబరు భూమిని ప్రభుత్వ భూమిగా పరిగణించాలి.
2. ఖాస్రాపహాణీ 1954-1955	**స్టెప్-2** 1. ఒక వేళ సర్వే నంబరు పట్టా భూమిగా ఖాస్రాపహాణీలో నమోదైతే 3వ స్టెప్‌నకు వెళ్లాలి. 2. ఒక వేళ సర్వే నంబరు ఈనాం భూమిగా నమోదైతే విక్రయదారుని వద్ద ఆర్డీఓ జారీ చేసిన (ఓఆర్‌సీ) భూస్వాదీన హక్కు సర్టిఫికెట్ ఉండాలి. 3. ఒక వేళ సర్వే నంబరులోని ఈనాం భూమిని మత సంస్థలకు, ఆలయాలకు ఇచ్చినట్లయితే ఆ భూమిని కొనుగోలు చేయరాదు.
3. రక్షిత కౌలుదారు రిజిష్టర్ 1951-52	**స్టెప్-3** 1. రక్షిత కౌలుదారు రిజిష్టరుకు రక్షిత కౌలుదారుగా ఎవరి పేరు నమోదు లేకుంటే తదుపరి విచారణకు వెళ్లాలి. 2. ఈ రిజిష్టరుకు రక్షిత కౌలుదారుగా ఎవరైనా నమోదై ఉంటే నమోదైన భూమి నుంచి పట్టాదారు 60 శాతం భూమికి, రక్షిత కౌలుదారు 40 శాతం భూమిని పొందుటకు హక్కును కలిగి ఉంటాడు. అందువల్ల పట్టాదారుని వద్ద కొనుగోలు చేసినట్లయితే పట్టాదారుని హక్కైన 60 శాతం వాటాకు లోబడి ఉన్న భూమిని మాత్రమే కొనుగోలు చేయాలి. 3. రక్షిత కౌలుదారుని వాటా అయిన 40 శాతం భూమిని అమ్మినట్లయితే అలాంటి భూమిని కొనుగోలు చేయొచ్చు.
4. సీలింగ్ రిజిష్టర్	**స్టెప్ - 4** 1. ఒక వేళ సర్వే నంబరు సీలింగ్ రిజిష్టర్‌లో నమోదు కాకపోతే భూమి కొనుగోలు చేయొచ్చు. 2. ఒక వేళ సర్వే నంబరు సీలింగ్ రిజిష్టర్‌లో నమోదై ఉంటే అట్టి భూమిని కొనుగోలు చేయరాదు.
5. ఆర్ఓఆర్ **1979-19801989-90**	**స్టెప్-5** 1. ఆర్ఓఆర్ పహాణీలో విస్తీర్ణం, ఖాస్రాపహాణీ విస్తీర్ణం ఒకటిగా ఉన్నది లేనిది చూడాలి. ఒకటిగా ఉంటే భూహక్కు బదలాయింపు చట్ట సమ్మతం మేరకు జరిగినట్టయితే అలాంటి భూమిని కొనుగోలు చేయొచ్చు. 2. ఒక వేళ పట్టాదారుడి పేరు పట్టాదారు, అనుభదారుడి గడిలలో వేరుగా ఉంటే అలాంటి భూమిని కొనుగోలు చేయరాదు.
6. గత 12 సంవత్సరాల పహాణీలు	**స్టెప్-6** 1. విక్రయదారుని పేరు పట్టాదారునిగా, అనుభదారునిగా నమోదై ఉంటే ఆ భూమిని కొనుగోలు చేయొచ్చు. 2. విక్రయదారుని పేరు రెవెన్యూ రికార్డుకు నమోదు లేనిచో పహణీలలో క్రయవిక్రయాలు నమోదు హక్కులు సంక్రమించిన విధానాన్ని పరిశీలించి చట్టపరంగా హక్కులు బదిలీ కానట్లయితే అలాంటి భూమిని కొనుగోలు చేయరాదు.
7. ప్రస్తుత సంవత్సర పహాణీ	**స్టెప్-7** 1. విక్రయదారు పేరు పట్టాదారునిగా, అనుభవదారునిగా నమోదైతే అలాంటి భూమిని కొనుగోలు చేయొచ్చు. 2. విక్రయదారుని పేరు అనుభవదారుని పేరు నమోదులో వ్యత్యాసం ఉంటే అలాంటి భూమిని కొనుగోలు చేయరాదు.
8. 22 - ఎ- రిజిష్టరు	**స్టెప్-8** 1. స్టాంప్స్, రిజిస్ట్రేషన్ చట్టం 1908లో సెక్షన్ 22-ఎ ప్రకారం క్రయవిక్రయాల నిషేధిత రిజిష్టరుకు నమోదు కాని భూముల్ని కొనుగోలు చేయొచ్చు. 2. పై చట్టం ప్రకారం అన్ని రకాల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ భూములపై క్రయవిక్రయాలను నిషేధించారు. ఉదాహరణకు ప్రభుత్వ అసైన్డ్ భూములు, సీలింగ్, దేవాదాయ, వక్ఫ్, భూసేకరణ ప్రజా ప్రయోజనార్థం క్రింద ఉపయోగిస్తున్న భూములను కొనుగోలు చేయడాన్ని నిషేధించారు. అలాంటి జాబితాలోని భూములను కొనుగోలు చేయరాదు.
9. ఎంకంబరెన్స్ సర్టిఫికెట్ (ఈసీ)	**స్టెప్-9** 1. సర్వే నంబరులోని భూమి ఒకరి నుంచి మరొకరికి ఏ విధంగా బదలాయించినారో, భూమి కొనుగోలు చేసిన వారికి సంక్రమించిన భూమి సరైనదిగా రుజువైతే అలాంటి సర్వే నంబరు భూమిని కొనుగోలు చేయొచ్చు. 2. సర్వే నంబర్ భూమి అమ్మకం చట్ట పరిధిలో నిర్వహించనట్లయితే, వాస్తవ పట్టాదారు నుంచి భూమి కొనుగోలు చేయనట్లయితే అలాంటి సర్వే నంబరు భూమి హక్కులు ఒకరి నుంచి మరొకరికి బదలాయించకూడదు. దీనిని చట్టం సమ్మతించదు. ఇలాంటి భూమిని కొనుగోలు చేయరాదు.

నేడు తెలంగాణ సాహిత్య పరిశోధనా కేంద్రం ప్రారంభం

సిద్దిపేట కల్చరల్: కేవీ.రామానుజాచారి స్మారక సాహిత్య పీఠం తెలంగాణ సాహిత్య పరిశోధనా కేంద్రాన్ని సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో ఈరోజు మంత్రి హరీశ్‌రావు చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఏ. శ్రీనివాసరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ వెంకట్రామారెడ్డి, కేవీ రమణాచారి హాజరు కానున్నట్లు ఆయన తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి దుర్మరణం



మృతిచెందిన బాలరాజు

జగదేవ్‌పూర్: బుధవారం రాత్రి జగదేవ్‌పూర్ మండల కేంద్రంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణంచెందాడు. బస్వాపూర్ గ్రామానికి చెందిన బరిగె బాలరాజు(30) జగదేవ్‌పూర్‌నుంచి గ్రామానికి బైక్‌పై వెళ్తున్నాడు. గొల్లపల్లి చౌరస్తాకు చేరుకోగానే బైక్‌ను ఎదురుగా వస్తున్న లారీ ఢీకొట్టింది. దీంతో బాలరాజు అక్కడికక్కడే మృతిచెందాడు. జగదేవ్‌పూర్ ఎస్ఐ వీరన్న కేసు నమోదుచేసుకుని దర్యాప్తుచేస్తున్నారు.

విద్యార్థినులపై రసాయన దాడి నిందితుల అరెస్ట్

• 10 మంది యువకుల రిమాండ్

జోగిపేట: జోగిపేట పోలీస్ సర్కిల్ పరిధిలోని వెండికోల్ గ్రామ దారిలో మంగళవారం విద్యార్థినులపై జరిగిన రసాయన దాడి కేసులో నిందితులను అదుపులోకి తీసుకున్నామని పుల్కల్ ఏఎస్ఐరాములు లు తెలిపారు. ఈకేసుకు సంబంధించిన వివరాలను ఆయన బుధవారం జోగిపేటలో విలేకరుకు వివరించారు. సంగారెడ్డి పట్టణంలోని ఎస్వీ జూనియర్ కళాశాలలో చదువుకుంటున్న పలువురు విద్యార్థినులు తమ కళాశాల సమయం ముగిసిన అనంతరం మంగళవారం కళాశాల బస్సులోనే తమ ఇళ్లకు వె ళ్తుండగా పుల్కల్ మండలం వెండికోల్ దారిలో శివంపేట వద్ద పలువురు యువకులు బస్సును ఆపి విద్యార్థినులపై రసాయన దాడి జరిపిన సంగతి వి దితమే. ఈ కేసుకు సంబంధించి కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణారెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నామని ఏఎస్ఐ రాములు తెలిపారు. దర్యాప్తులో భాగంగా దాడి బాధితులైన విద్యార్థినులు, బస్సులోని ఇతర విద్యార్థులు తెలిపి న ఆనవాళ్ళ ప్ర కా రం దర్యాప్తు జ రుపగా ఒక అను మానితుడిని పట్టుకుని విచారించగా అతడు నేరం ఒప్పుకోవడమే గాకుండా ఇందులో ప్రమేయం ఉన్న అందరి పేర్లనూ వెల్లడించారన్నారు. ఈ మేరకు అం దరినీ అదుపులోకి తీసుకుని విచారించగా వారంతా ఆ నేరం చేశామని ఒప్పుకున్నారన్నారు. పుల్కల్ మండలం శివ్వంపేట, గొంగ్లూర్, సంగారెడ్డి మండలం పసల్‌వాది గ్రామాలకు చెందిన ఈదులకంటి ఆంజనేయులు, దేవుని శ్రీనివాస్, నత్తి సతీష్, దేవుని ఉదయ్ కిరణ్, మిర్యాల విష్ణు, జోగుప్రశాంత్, సమర సింహారెడ్డి, భానుప్రసాద్, దత్తును అరెస్ట్‌చేసి రిమాండ్‌కు తరలించామని ఏఎస్ఐ రాములు తెలిపారు. డీఎస్పీ సూచన మేరకు నిందితులను విలేకరుల ఎదుట ప్రవేశపెట్టలేదని ఏఎస్ఐ పేర్కొన్నారు.

చేర్యాల పట్టణంలో పట్టపగలే చోరీ

• రూ. లక్ష నగదు అపహరణ

చేర్యాల: చేర్యాల పోలీస్ స్టేషన్‌కు కూతవేటు దూరంలోని పాత బస్టాండు వద్ద బుధవారం పట్టపగలే భారీ చోరీ జరిగింది. ఓ రిటైర్డు ఉపాధ్యాయుడికి చెందిన రూ.1లక్ష నగదును దుండగులు అపహరించుకుపోయారు. మద్దూరు మండలం భైరాన్‌పల్లి గ్రామానికి చెందిన చల్లా లక్ష్మారెడ్డి బుధవారం మధ్యాహ్నం చేర్యాల అంగడి బజారులోని ఎస్బీఐలో తన ఖాతానుంచి రూ.1లక్ష నగదును విత్‌డ్రా చేసుకున్నాడు. డబ్బు ఉంచిన బ్యాగును తన టీవీఎస్ ఎక్సెల్ మోపెడ్ డిక్కీలో భద్రపరిచి తాళం వేసి పాత బస్టాండు సమీపంలోని జగదాంబ క్లాత్‌షోరూం వద్దకు చేరుకున్నాడు. షాపు ఆవరణలో మోపెడ్‌ను నిలిపి దుస్తులు కొనుగోలుచేశాడు. తిరిగి వాహనం వద్దకు వచ్చి చూసేసరికి డిక్కీ తెరిచి ఉండటంతో ఆందోళనకు గురయ్యాడు. గుర్తు తెలియని వ్యక్తులు డిక్కీ తెరిచి రూ.1లక్ష నగదుతోపాటు బ్యాంకు ఖాతా పాసు బుక్కులు ఏటీఎం, హెల్త్ కార్డులు, ఇతర ధ్రువీకరణ పత్రాలను అపహరించుకుపోయారు. బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేయగా, విచారణ చేపట్టారు. పాత బస్టాండు సమీపంలో ఉన్న సీసీ పుటేజీ పరిశీలించినా నిందితులను గుర్తించలేకపోవడంతో బాధితుడు ఆందోళన చెందుతున్నాడు.



షాపు ఆవరణలో తెరిచి ఉన్న మోపెడ్ డిక్కీ



బాధితుడు చల్లా లక్ష్మారెడ్డి

విద్యార్థులు ఉన్నతంగా రాణించాలి

• జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారి నాగమునికుమార్

సిద్దిపేట కల్చరల్: విద్యార్థులు బాగా చదివి ఉన్నతంగా రాణించాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి నాగమునికుమార్ సూచించారు. బుధవారం సిద్దిపేటలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో నిర్వహించిన ఫ్రెషర్స్ డే కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వ కళాశాలల్లో ప్రైవేటు కళాశాలలకు దీటుగా విద్యనందిస్తున్నామని ఆయన తెలిపారు. విద్యార్థులు బాగా చదివి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. జీవితంలో స్థిరపడి, 25 ఏళ్ల దాటినా తరువాతే వివాహం చేసుకోవాలన్నారు. సెల్‌ఫోన్లకు దూరంగా ఉన్నప్పుడే విద్యలో రాణిస్తారని ఆయన సూచించారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను అలరించాయి. కార్యక్రమంలో శివకుమార్, సత్యనారాయణ, శ్రీనివాస్, దయాకర్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న నాగమునికుమార్

రాజీవ్ రహదారిపై బోల్తా పడిన కారు

• ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

బెజ్జంకి: మండలంలోని గాగిల్లాపూర్, బెజ్జంకి క్రాసింగ్ గ్రామాల మధ్య రాజీవ్ రహదారిపై బుధవారం కారు బోల్తా పడి ముగ్గురికి గాయాలయ్యాయి. సిద్దిపేటకు చెందిన గర్భిణీ అయిన పూజితకు కరీంనగర్‌లోని ఓ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు చేయించేందుకు ఆమె భర్త ప్రభాకర్‌రెడ్డి కారులో తీసుకువస్తున్నారు. అయితే, కారు అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొనడంతో పూజిత, ఆమె భర్తతోపాటు కారులో ఉన్న మరొకరు గాయపడ్డారు. పూజిత చేతికి బలమైన గాయం అయింది. వారిని 108లో కరీంనగర్‌లోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు.



బోల్తా పడిన కారు

మెరుగు పెడుతామని నమ్మించి...

ఐదు తులాల బంగారంతో పరార్

అక్కన్నపేట: ఓ వృద్ధురాలి నగలను మెరుగు పెడుతామని నమ్మించి ఉడాయించిన సంఘటన మండలంలోని కుందన్‌వాణిపల్లి గ్రామంలో జరిగింది. గ్రామానికి చెందిన అన్నాడి మల్లవ్వ అనే వృద్ధురాలు బుధవారం ఇంటి వద్ద ఒక్కతే ఉంది. కుటుంబ సభ్యులు పొలాల వద్దకు వెళ్లారు. గ్రామానికి వచ్చిన ఇద్దరు వ్యక్తులు బంగారు ఆభరణాలకు మెరుగు పెడతామని చెప్పి మల్లవ్వ ఇంటికి వచ్చారు. దీంతో ఇంట్లో ఉన్న 5 తులాల బంగారు ఆభరణాలను మల్లవ్వ తీసుకువచ్చి వారికి ఇచ్చింది. వారి దగ్గర ఉన్న పౌడర్‌తో బంగారానికి మెరుగుపెట్టడానికి నీరు కావాలని దుండగులు మల్లవ్వను అడిగారు. నీరు తీసుకురావడానికి మల్లవ్వ ఇంట్లోకి వెళ్లింది. నీరు తీసుకుని వచ్చే సరికి ఇద్దరిలో ఒకడు ఉడాయించాడు. అక్కడున్న మరో వ్యక్తి బంగారానికి మెరుగు దిద్దామని, అరగంట వరకు ఆభరణాలను సంచిలో నుంచి బయటకు తీయొద్దని చెప్పి వెళ్లాడు. అనుమానం వచ్చిన మల్లవ్వ అందులో చూసే సరికి బంగారం లేదు. దీంతో లబోదిబో మంటూ మొత్తుకుంది. చుట్టు పక్కల వారు వచ్చి గ్రామంలో వెతకగా వారు అప్పటికే పరారయ్యారు. పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు కుటుంబసభ్యులు తెలిపారు.

మహిళలతో అసభ్యంగా ప్రవర్తించిన ఆకతాయిలకు ఏసీపీ కౌన్సెలింగ్

సిద్దిపేట క్రైం: జిల్లా కేంద్రంలోని ఖాదర్‌పురలో బుధవారం ఆకతాయిగా తిరుగుతూ అమ్మాయిలతో అసభ్యంగా ప్రవర్తిస్తున్న ఇద్దరు యువకులను షీ టీమ్ పట్టుకుని ఏసీపీ నర్సింహారెడ్డి ఎదుట హాజరుపరిచింది. దీంతో ఏసీపీ కౌన్సెలింగ్ నిర్వహించి, మరోసారి ఇలాంటి చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. షీ టీమ్ సిబ్బందిని ఏసీపీ అభినందించారు.

జూనియర్ బాలికల కబడ్డీ పోటీలు



కబడ్డీ పోటీల్లో ఎంపికైన క్రీడాకారులు

సిద్దిపేట టౌన్: సిద్దిపేట మినీ స్టేడియంలో బుధవారం సిద్దిపేట అర్బన్ స్థాయి జూనియర్ బాలికల కబడ్డీ పోటీలు ప్రారంభమయ్యాయి. ఈ పోటీల్లో 300 మంది బాలికలు పాల్గొనగా, 12 మంది బాలికలు ఎంపికయ్యారు. కార్యక్రమంలో ఎస్‌జీఎఫ్ సెక్రటరీ సుజాత, పీడీ లక్ష్మణ్, పీఈటీ అమరేందర్‌రెడ్డి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో బెక్కల్ ఆలయ పూజారి మృతి

మద్దూరు: మండలంలోని బెక్కల్ రామలింగేశ్వరస్వామి ఆలయ పూజారి సిద్దాపురం రామప్ప(35) అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. రామప్ప మృతి పట్ల ఆలయ చైర్మన్ కూకట్ల బాల్‌రాజ్, గ్రామ నాయకులు సంతాపం ప్రకటించారు. ప్రభుత్వం రామప్ప కుటుంబాన్ని ఆదుకోవాలని వారు కోరుతున్నారు.

ఉల్లాసంగా.. ఉత్సాహంగా

• తొగుట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్‌డే

తొగుట: తొగుట- రాంపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం విద్యార్థులు ఫ్రెషర్స్‌డేను ఉత్సాహంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ గన్నె బాలకిషన్ విద్యార్థులను ద్దేశించి మాట్లాడారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఆయన అభినందించారు. కార్యక్రమంలో సిద్దిపేట బాలు ర కళాశాల అధ్యాపకులు నంట శ్రీనివాస్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, కనకచంద్రం, శ్రీనివాస్, తొగుట కళాశాల అధ్యాపకులు సాజిత్, స్వామిగౌడ్, బాలకిషన్, శ్రీనివాస్, సంతోష, జ్యోతి, ప్రసాద్, రమేశ్, మల్లయ్య, మధుసూదన్ పాల్గొన్నారు.





ఫ్రెషర్స్ డే వేడుకల్లో విద్యార్థుల నృత్యాలు



కల్యాణలక్ష్మి చెక్కును పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే సతీశ్‌కుమార్

ఆడపిల్లల తల్లిదండ్రులకు
భరోసా కల్పించేందుకే 'కల్యాణలక్ష్మి'

హుస్నాబాద్‌రూరల్: ఆడపిల్లల తల్లిదండ్రులకు భరోసా కల్పించేందుకు సీఎం కేసీఆర్ 'కల్యాణలక్ష్మి' పథకాన్ని ప్రారంభించారని హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ పేర్కొన్నారు. బుధవారం హుస్నాబాద్ మండలపరిషత్ సమావేశ మందిరంలో హుస్నాబాద్, అక్కన్నపేట, నగరపంచాయతీకి చెందిన 40 మందికి రూ.71వేల చొప్పున కల్యాణలక్ష్మి పథకం చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో ఏ ప్రభుత్వం చేపట్టని విధంగా సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు రూపొందించి బంగారు తెలంగాణే లక్ష్యంగా అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నారన్నారు. అభివృద్ధిలో వెనుకబడిన హుస్నాబాద్‌ను మూడేళ్లలోనే ఊహించని విధంగా అభివృద్ధిలో పథంలో ముందుకు తీసుకెళ్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ భూక్య మంగ, నగర పంచాయతీ చైర్మన్ సుద్దాల చంద్రయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ లింగాల సాయన్న, తహసీల్దార్ వాణిరెడ్డి, ఎంపీడీవో కొత్త అశోక్‌రెడ్డి, కౌన్సిలర్లు ఎండీ అన్వర్, ఇంద్రాల సారయ్య, దండిలక్ష్మి, వైస్ ఎంపీపీ రాం గోపాల్‌రావు, టీఆర్‌ఎస్ పార్టీ నాయకులు వంగ వెంకట్రామ్ రెడ్డి, మ్యాక నారాయణ, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పీఆర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్‌రెడ్డి

ఉపాధ్యాయుల సమస్యల
పరిష్కారానికి పీఆర్టీయూ కృషి

- జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్‌రెడ్డి

జగదేవ్‌పూర్: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పీఆర్టీయూ కృషిచేస్తోందని యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం జగదేవ్‌పూర్‌లో నిర్వహించిన పీఆర్టీయూ సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడేది పీఆర్టీయూ నేన్నారు. సీపీఎస్ రద్దు చేసే వరకు పీఆర్టీటీయూ పోరాడుతుందని, ఏకీకృత సర్వీస్ సర్వీస్ రూల్స్ సాధించిన ఘనత పీఆర్‌టీయూకే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో పీఆర్టీయూ రాష్ట్ర నాయకులు కరీమొద్దీన్, జైపాల్‌రెడ్డి, భాగ్యారెడ్డి, వెంకట్రాంరెడ్డి, నాయకులు శశిధరశర్మ, వెంకటేశ్వర్‌రెడ్డి, రవిందర్, రవికుమార్ తదితరులున్నారు.

మహిళలకు భద్రత మరింత చేరువ

- అమల్లోకి వచ్చిన '181' మహిళా హెల్ప్‌లైన్ నంబర్
- రహస్యంగా విచారణతో పాటు మహిళలకు భరోసా
- పర్యవేక్షించనున్న మహిళాభివృద్ధి, స్త్రీ, శిశుసంక్షేమశాఖ

గజ్వేల్: నిరంతరం మహిళల భద్రత, వారిలో ధైర్యం నింపడానికి ప్రభుత్వం మరో అడుగు ముందుకు వేసింది. ఇప్పటికే షీ టీంలను ఏర్పాటు చేసిన తెలంగాణ ప్రభుత్వం తాజాగా '181 టోల్ ఫ్రీ నంబర్‌ను అందుబాటులోకి తెచ్చింది. గృహహింస, పనిచేసే చోట వేధింపులు, కళాశాలలో, ఇతర ప్రాంతాల్లో ఆకతాయిలు ఈవ్ టీజింగ్‌కు పాల్పడినా వెంటనే టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్‌చేస్తే భరోసా కల్పిస్తారు. మహిళ రక్షణ కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన 181 'లేడీస్ హెల్ప్‌లైన్ నంబర్.

నిరంతరం అందుబాటులో ఉండే 181 హెల్ప్‌లైన్ నంబర్‌కు కాల్‌చేస్తే సమస్యకు పరిష్కారం చూపడంతో పాటూ అవసరమైతే నిపుణులతో కౌన్సిలింగ్ ఇప్పిస్తారు. ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ఈ నంబర్ ఇటీవలే అమల్లోకి వచ్చింది. ఇప్పటికే సమర్ధవంతంగా పనిచేస్తుంది. 'జీవీకే-ఈఎంఆర్ఐ' సాంకేతిక పరిజ్ఞానంతో ఈ మహిళా హెల్ప్‌లైన్ నిర్వహించనున్నారు. భర్తతో వైవాహిక సమస్యలు, గృహహింస, అత్తామామలతో విభేధాలు, హింస, వరకట్న వేధింపులు, బెదిరింపులు, ఆస్తి తగాదాలు, పనిచేసే సంస్థ, పబ్లిక్ స్థలాల్లో ఈవ్‌టీజింగ్ ఎదుర్కొంటున్న మహిళలు ఈ నంబర్‌కు ఫిర్యాదు చేయవచ్చు. అదే విధంగా కళాశాలల్లో లైగింక వేధింపులు, ర్యాగింగ్, హింసకు గురయ్యే యువతులు కూడా ఫిర్యాదు చేయొచ్చు. అంతేకాకుండా కుటుంబసభ్యుల నుంచి నిర్లక్ష్యానికి గురయ్యే పెద్దవయసు మహిళలు కూడా ఫిర్యాదు చేసి సాయం పొందొచ్చు. ముందుగా స్థానిక స్త్రీ, శిశు సంక్షేమశాఖ అధికారులకు తెలియజేస్తారు. వారు బాధితుల కుటుంబాల వివరాలు సేకరించి సమస్యకు పరిష్కారం చూపే మార్గాలను అన్వేషిస్తారు. సమస్యను రహస్యంగా ఉంచి వారికి కౌన్సిలింగ్ నిర్వహించి బాధితులకు న్యాయం చేయనున్నారు.



హెల్ప్‌లైన్ పనితీరు ఇలా

- మహిళా హెల్ప్‌లైన్ నంబర్ నిరంతరాయంగా పనిచేస్తుంది. కాల్ చేస్తే మహిళల సమస్యలను పరిష్కరించడంతో పాటు అవసరమైతే రహస్య కౌన్సిలింగ్ ఇస్తారు.
- సమస్యలకు సమయ పరిమితి లేకుండా వినడంతో పాటు రికార్డు చేసుకుంటారు.
- పబ్లిక్ స్థలాల్లో లైంగిక వేధింపులపై పోలీసులు, 'షీ టీం'లతో అనుసంధానం చేస్తారు.
- పనిచేసే స్థలాల్లో లైంగిక వేధింపుల నివారణకు జిల్లా స్థాయిలో అంతర్గత ఫిర్యాదుల కమిటీ, స్థానిక ఫిర్యాదుల కమిటీలను ఏర్పాటు చేస్తారు.
- డిప్రెషన్, ఆత్మహత్య చేసుకునే స్వభావం గల వారికి సైకాలజిస్టులు, సైకియాట్రిస్ట్‌లతో కౌన్సిలింగ్ ఇప్పిస్తారు.
- అవసరాన్ని బట్టి మహిళలకు చట్టపరమైన కౌన్సిలింగ్ ఇస్తారు.

ప్రభుత్వ నిర్ణయం హర్షణీయం
- అరుణ, జీపీఎస్పీ వైస్‌చైర్‌పర్సన్



ప్రభుత్వం మహిళల భద్రతకు చూపుతున్న శ్రద్ధ హర్షణీయం. టీఆర్‌ఎస్ ప్రభుత్వం షీ టీమ్స్ ఏర్పాటు చేసింది. మహిళలు అనేక రకాలుగా ఇబ్బందులకు గురవుతున్నారని, వాటిని గుర్తించిన ప్రభుత్వం హెల్ప్‌లైన్ నంబర్ 181 ఏర్పాటు చేయడం ఎంతో ఉపయోగకరం. ఈ హెల్ప్‌లైన్ ద్వారా మహిళలకు, ఉద్యోగులకు, ముఖ్యంగా వృద్ధులకు భరోసా లభిస్తుంది.

మహిళల భద్రతకు సర్కారు కృషి
- నవ్యసుమన్, సర్పంచ్ తిమ్మాపూర్



తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి మహిళల భద్రతకు అనేక రకాలుగా కృషి చేస్తోంది. కేసీఆర్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం షీ టీమ్సును ఏర్పాటు చేయడంతో పాటు తెలంగాణ రాష్ట్రంలో పాలనను ప్రజలకు చేరువ చేశారు. ఇప్పుడు హెల్ప్‌లైన్ నంబర్ ఏర్పాటు చేయడం వల్ల మహిళలకు, వృద్ధులకు, యువతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.





ఆర్టీసీ మెకానిక్‌లకు అవార్డులు

హైదరాబాద్‌లోని ఆర్టీసీ కల్యాణ మండపంలో బుధవారం అశోక్‌లేలాండ్ కంపెనీ నిర్వహించిన 'ఉత్తమ మెకానిక్ అవార్డు' ప్రదానోత్సవ కార్యక్రమంలో అవార్డులందుకున్న సిద్దిపేట, హుస్నాబాద్ ఆర్టీసీ డిపోల మెకానిక్‌లు

కాళేశ్వరం సబ్ కెనాల్‌కు సై

- చిత్తశుద్ధితో చేపట్టాలే తప్ప మభ్యపెట్టడానికి వద్దు : ప్రతిపక్షాలు
- రైతుల సంక్షేమం, బంగారు తెలంగాణ కోసమే కాళేశ్వరం ప్రాజెక్టు : టీఆర్‌ఎస్
- రైతులు లేకుండానే అభిప్రాయ సేకరణ పూర్తి

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, సంగారెడ్డి/నారాయణఖేడ్ :

గోదావరి నదికి దిగువన మేడిగడ్డ వద్ద నిర్మించనున్న కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి సంగారెడ్డి జిల్లాలో నిర్మించ తలపెట్టిన సబ్ కెనాల్‌కు ప్రజలు సంసిద్ధత వ్యక్తం చేశారు. సబ్‌కెనాల్ నిర్మాణం - పర్యావరణ ప్రభావంపై సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్‌లోని ఫంక్షన్‌హాల్‌లో జిల్లా కలెక్టర్ మాణిక్కరాజ్ కన్నన్ ఆధ్వర్యంలో బుధవారం ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం ద్వారా తెలంగాణాలోని 13 జిల్లాల పరిధిలో 18.26 లక్షల భూమి సాగులోకి రానున్నది. ఇందులో భాగంగా సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మల్లన్నసాగర్ ప్రాజెక్టు నుంచి సింగూరు వరకు కెనాల్ నిర్మించనున్నారు. అక్కడి నుంచి నారాయణఖేడ్ వరకు సబ్ కెనాల్ నిర్మించడం ద్వారా సంగారెడ్డి జిల్లాలోని నాలుగు మండలాల్లో గల 38 గ్రామాల పరిధిలో 35,772 ఎకరాల భూమికి సాగునీరు అందించాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్ధేశించుకున్నది. సబ్ కెనాల్ నిర్మించనున్న జిల్లాలోని నాలుగు మండలాల్లో రైతుల్లో జిల్లా యంత్రాంగం అవగాహన కల్పించి వారిని ఈ కార్యక్రమంలో పాల్గొనేలా చేయలేకపోయింది. కేవలం ప్రజాప్రతినిధులు, పలు పార్టీలు, సంఘాల నాయకులు తమ అభిప్రాయాలను వ్యక్తంచేశారు. ప్రతిపక్షాలకు చెందిన ప్రజాప్రతినిధులు ప్రభుత్వం చేపడుతున్న ప్రాజెక్టు నిర్మాణాన్ని స్వాగతిస్తున్నప్పటికీ సర్వే లోపభూయిష్టంగా సాగిందన్నారు. 15 వందల కిలోమీటర్ల నుంచి సాగునీటిని తీసుకు రావడం సాధ్యమేనా అనే అనుమానాలు వస్తున్నాయని వారు పేర్కొన్నారు. డీపీఆర్ ప్రకటించకుండా ప్రజాభిప్రాయ సేకరణ చేయడం ఏమిటని ప్రశ్నించారు. అధికార పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు మాత్రం కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా తెలంగాణ దశ దిశ మారుతుందన్నారు. రైతుల సంక్షేమం కోసం పాటుపడుతున్నందునే ముఖ్యమంత్రి కేసీఆర్‌కు అవార్డు కూడా వచ్చిందన్నారు. గత పాలకులు ప్రాజెక్టుల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించారని, ప్రస్తుత ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యవసాయ భూములకు సాగునీరు అందించడం కోసం చిత్తశుద్ధితో పని చేస్తున్నారన్నారు. ఎన్ని శక్తులు అడ్డు వచ్చినా ప్రాజెక్టు నిర్మించి తీరుతామన్నారు. ఈ ప్రజాభిప్రాయ సేకరణలో జేసీ వాసం వెంకటేశ్వర్లు, నీటి పారుదల శాఖ ఎస్ఈ మధుసూదన్, ఈపీటీఆర్టీ ప్రతినిధి కవిత, పర్యావరణ ఇంజనీర్ బద్రి గిరి, ఆర్డీవోలు శ్రీనివాస్‌రావు, శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నరహరిరెడ్డి, సీడీసీ చైర్మన్ విజయేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



నారాయణఖేడ్‌లో నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో మాట్లాడుతున్న సంగారెడ్డి కలెక్టర్ మాణిక్కరాజ్ కన్నన్, పక్కన జేసీ వెంకటేశ్వర్లు



సమావేశానికి హాజరైన వినాయక మండప నిర్వాహణ కమిటీ సభ్యులు

వినాయక మండపాల వద్ద

డీజేలు నిషేధం

• సిద్దిపేట రూరల్ సీఐ సైదులు

సిద్ది పేట రూరల్ : భక్తిశ్రద్ధలతో పూజించాల్సిన వినాయక మండపాల వద్ద డీజే (సౌండ్ సిస్టమ్స్) ఏర్పాటు చేసి ప్రజలను ఇబ్బందులకు గురిచేయకూడదని సిద్దిపేట రూరల్ సీఐ సైదులు సూచించారు. సిద్దిపేట మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన వినాయక మండప నిర్వాహణ కమిటీ సభ్యులతో ఏర్పాటు చేసిన 'పీస్ కమిటీ' సమావేశంలో మాట్లాడారు. వినాయక మండపాల వద్ద డీజేలను నిషేధిస్తూ సుప్రీం కోర్టు తీర్పునిచ్చిందని అందరూ పాటించాలని సూచించారు. వినాయక విగ్రహం ఏర్పాటు చేసే స్థలానికి సంబంధించిన యజమానితో, ట్రాన్స్‌కో శాఖ, గ్రామ పంచాయితీ, సంబంధిత పోలీస్‌స్టేషన్‌లో తప్పనిసరిగా అనుమతి పొందాలన్నారు. గణేశ్ మండపం వద్ద రాత్రి సమయంలో తప్పనిసరిగా ఇద్దరు భక్తులు నిద్రించాలన్నారు. వినాయక విగ్రహాలు ఏర్పాటు చేశాక భక్తిపేరిట అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు. ఒకేరోజు గ్రామంలోని విగ్రహాలను నిమజ్జనం చేయాల్సి వస్తే ఒకరికొకరు సహకరించుకొని ఆటంకాలు లేకుండా చూడాలన్నారు. కమిటీ సభ్యులు డీజే సౌండ్స్‌ను వినియోగించబోమని తెలిపారు. సమావేశంలో రూరల్ ఎస్ఐ శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచులు బాపురావు, నాయకులు కట్కూరి నర్సయ్య, అల్లం కిషన్, బుగ్గ రాజు, రామరాజు, ప్రభాకర్, వెంకట్, ప్రశాంత్, హరీశ్ పాల్గొన్నారు.

నవరాత్రులకు బల్దియా ఏర్పాట్లు

సిద్ది పేట మున్సిపాలిటీ : వినాయక చవితి సందర్భంగా ఈనెల 25 నుంచి మొదలయ్యే నవరాత్రి ఉత్సవాలకు పురపాలక సంఘం తరపున పూర్తిస్థాయి ఏర్పాట్లు చేయనున్నట్లు మున్సిపల్ చైర్మన్ కడవేర్గు రాజనర్సు అన్నారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో హిందూధార్మిక సంస్థలు మరియు మండపాల నిర్వాహకుల కమిటీలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నిమజ్జనానికి గతంలోగా కాకుండా త్వరగా ముగించేలా ఏర్పాట్లు చేద్దామని సూచించారు. కోమటిచెరువులోనే కాకుండా పట్టణంలోని ఇతర చెరువుల్లో కూడా నిమజ్జనానికి ఏర్పాట్లు చేస్తామన్నారు. పోలీసుశాఖ తరపున పకడ్బందీ బందోబస్తు నిర్వహిస్తామని ఏసీపీ నర్సింహారెడ్డి తెలిపారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ కేవీ.రమణాచారి, తహసీల్దార్ పరమేశం, కౌన్సిలర్లు చిప్ప ప్రభాకర్, కమ్మసారం ప్రవీణ్, టూటౌన్ సీఐ ఆంజనేయులు, ఎస్సైలు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వృత్తిపై నైపుణ్యం

పెంపొందించుకోవాలి

• డీఆర్‌వో చంద్రశేఖర్

సిద్ది పేట రూరల్ : అధికారులు వృత్తి నైపుణ్యం పెంపొందించుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి చంద్రశేఖర్ సూచించారు. కేంద్ర ప్రభుత్వం, మర్రి చెన్నారెడ్డి, మానవ వనరులు అభివృద్ధి సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో సిద్దిపేట మండలం పొన్నాల గ్రామ పరిధిలోని ఇందూర్ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన శిక్షణా తరగతుల్లో డీఆర్‌వో పాల్గొని మాట్లాడారు. వ్యక్తిగత, వృత్తిపరమైన శక్తి సామర్థ్యాలను కలిగి ఉన్నపుడే అధికారులు మెరుగైన సేవలందిస్తారన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు సాంకేతిక నైపుణ్యాన్ని అభివృద్ధి చేసుకోవాలన్నారు. ప్రజలకు నాణ్యమైన, మెరుగైన సేవలు అందించటంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఈ శిక్షణ ద్వారా నేర్చుకోవచ్చన్నారు. 15 అంశాలపై శిక్షణ ఇస్తున్నామన్నారు. కార్యక్రమంలో జిల్లా ముఖ్య ప్రణాళికాధికారి ఓం ప్రకాశ్, జిల్లా స్థాయి వివిధ శాఖల అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ప్రభుత్వ పాఠశాలల హెచ్‌ఎంలు, వివిధ కళాశాల ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డీఆర్‌వో చంద్రశేఖర్

మన గొర్రెలు మాయం

• జిల్లాలో మహారాష్ట్ర, ఆంధ్రా దళారుల రంగ ప్రవేశం
• ఇక్కడి గొర్రెలు కొనుగోలు చేస్తున్న వైనం
• తక్కువ ధరకు కొని.. మళ్లీ మనకే విక్రయం
• 21 గొర్రెలకు రూ. 85వేల వరకు చెల్లింపు
• సహకరిస్తున్న ఈ ప్రాంత వాసులు
• పర్యవేక్షణ చేయని అధికారులు



చేర్యాల నుంచి ఆంధ్రా ప్రాంతానికి లారీలో తరలుతున్న గొర్రెలు

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, సిద్ది పేట: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి గొర్రెలు కొనుగోలు చేసి ఇక్కడికి తీసుకొస్తుంటే.. మరోవైపు ఇక్కడి గొర్రెలను మహారాష్ట్రతో పాటుఆంధ్రాప్రాంత దళారులు తరలిస్తున్నారు. సబ్సిడీ గొర్రెల పథకం కొంతమంది దళారులకు బంగారు పథకంలా మారిందనడానికి ఇదే నిదర్శనం. జిల్లాలోని పలు గ్రామాల్లో ఈ దళారులు రంగప్రవేశం చేసిన సంఘటనలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి.

దళారులకు కాసుల పంట

తెలంగాణ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్, ఇతర రాష్ట్రాల్లో రూ. 1.25 లక్షలు చెల్లించి 21 గొర్రెలు (ఒక యూనిట్) కొనుగోలు చేసి రైతులకు సబ్సిడీ రూపంలో అందిస్తున్నది. ఇన్సూరెన్స్, రవాణా, ఇతర ఖర్చులు ఇందులో భాగమే. ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూల్, అనంతపురం జిల్లాలో మెజార్టీ స్థాయిలో గొర్రెలు కొనుగోలు చేశారు. అక్కడ కూడా దాదాపు విక్రయించడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అయితే ఎలాంటి గొర్రెలకైనా రూ.1లక్ష చెల్లించడానికి మన ప్రభుత్వం సిద్ధంగా ఉండడంతో అక్కడి దళారులు కొత్తఎత్తులు వేస్తున్నారు. తెలంగాణ ప్రాంతంలోనే పాగా వేసి సబ్సిడీ గొర్రెలు కాకుండా ఇతర పెంపకందారుల వద్దకు వచ్చి గొర్రెలను బేరమాడుతున్నారు. మొత్తం 21 గొర్రెలను ఒక యూనిట్‌గా చేసుకొని అక్రమ వ్యాపారానికి శ్రీకారం చుట్టారు. ఇందులో 10 గొర్రె పిల్లలు, 6 సాధారణ గొర్రెలు, 4 కొంచెం మెరుగ్గా ఉన్న గొర్రెలతోపాటు ఒక పొట్టేలును కొనుగోలు చేస్తున్నారు. 10 గొర్రెపిల్లలకు రూ.3 వేల చొప్పున రూ. 30వేలు, 6 సాధారణ గొర్రెలకు రూ.4వేల చొప్పున రూ.24వేలు, మిగతా నాలుగు మెరుగైన గొర్రెలకు రూ.6వేల చొప్పున రూ.24వేలు చెల్లిస్తున్నారు. పొట్టేలుకు రూ.7 వేలు వెచ్చిస్తున్నారు. ఇవన్నీ కలిపితే రూ.85 వేల ఖర్చు ఒక యూనిట్‌కు అవుతున్నది.

కొందరికి ఇంకా తక్కువగా గొర్రెలు లభిస్తుండగా, ఒక్కొక్కరు రూ.90 వేల వరకు కూడా చెల్లించినట్లు సమాచారం. ఇలా కొన్ని యూనిట్లను సేకరించి వీటిని ఆంధ్రా ప్రాంతానికే తరలిస్తున్నారు. రవాణా, ఇతర ఖర్చులు అన్నీ కలిపినా అదనంగా మరో రూ.5 వేల ఖర్చు అవుతుం ది. మళ్లీ ఈ గొర్రెలను తెలంగాణ నుంచి వెళ్లిన గొర్రెల కాపరులకే రూ. 1.25 లక్షలకు విక్రయించి అడ్డగోలుగా సొమ్ము చేసుకుంటున్నారు. నల్లగొండ జిల్లాలో ఇదే పరిస్థితి ఉండగా అధికారుల పర్యవేక్షణ వల్ల ఈ దందాకు చెక్ పడింది. అయితే ఇప్పుడు వీరంతా సిద్దిపేట జిల్లా వైపు బాట పట్టినట్లు అర్థమవుతున్నది.

జిల్లాలో గొర్రెల సంఖ్య తగ్గే అవకాశం

జిల్లావ్యాప్తంగా దాదాపు 5 లక్షల గొర్రెలు ఉన్నట్లు పశుసంవర్ధకశాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. వీటికి తోడు ఇటీవల సబ్సిడీ గొర్రెల రాకతో ఆ సంఖ్య మరింత పెరిగింది. జిల్లావ్యాప్తంగా 22 మండలాల్లో 402 సొసైటీలను గుర్తించి ఇందులో 32,320 మంది లబ్ధిదారులకు గొర్రెలు అందజేయాలని నిర్ణయించారు. ఇప్పటివరకు కేవలం 3,250 మంది లబ్ధిదారులకు 68,250 గొర్రెలు అందజేసినట్లు తెలుస్తున్నది. జిల్లావ్యాప్తంగా గొర్రెల సంఖ్య దాదాపుగా 5.68 లక్షలు ఉన్నట్లు అంచనా. కలెక్టర్‌తో పాటు పశుసంవర్ధక శాఖ అధికారులు మొదటి నుంచి ఈ పథకంపై ప్రత్యేక శ్రద్ధ కనబర్చడంతో ఫలితంగా రాష్ట్రంలోనే నాలుగోస్థానంలో సిద్ధిపేట నిలిచింది. నిత్యం కొన్ని గొర్రెల యూనిట్లు జిల్లాకు చేరుతున్నాయి. అయితే దళారుల రంగ ప్రవేశంతో పెరగాల్సిన గొర్రెల సంఖ్య తగ్గే పరిస్థితికి చేరింది.

పలు గ్రామాల్లో రంగప్రవేశం

జిల్లాలోని చేర్యాల, కొమురవెల్లి, మద్దూరు, కొండపాక మండలాల్లో ఇతర రాష్ట్రాలకు చెందిన దళారులు రంగ ప్రవేశం చేసినట్లు ఆధారాలున్నాయి. చేర్యాల మండలంలోని ఓ పెంపకందారుడు ఏకంగా 50 గొర్రెలను దళారులకు విక్రయించాడు. అదే విధంగా ఆర్థిక కారణాల వల్ల మరికొందరు రైతులు కూడా తమ గొర్రెలను విక్రయిస్తున్నారు. పెద్ద సంఖ్యలో మూకుమ్మడిగా గొర్రెలు కొనుగోలు చేస్తుండడంతో ఇతర పెంపకందారులు సైతం ఆసక్తి చూపిస్తున్నారు. అయితే ఈ దళారులు పగటిపూట బేరమాడుతూ రాత్రుళ్ల గొర్రెలను గుట్టుచప్పుడు కాకుండా తరలిస్తున్నట్లు చర్చ జరుగుతున్నది. వీరు స్థానికంగా కొంతమంది ఏజెంట్లను ఏర్పాటు చేసుకొని వ్యాపారం సాగిస్తున్నారు. పర్యవేక్షణ కరువవడం కూడా వీరికి లాభిస్తున్నది. అధికారులు దృష్టి సారిస్తే లబ్ధిదారులకు మేలు చేకూరుతుంది.

'ఆత్మ'పై నీలినీడలు

• ప్రభుత్వం నుంచి నిధులు కరువు
• సిబ్బంది కొరతతో నిలిచిన కార్యక్రమాలు, అలంకారప్రాయంగా కమిటీలు
• సాంకేతిక పరిజ్ఞానానికి దూరంగా కమిటీలు

గజ్వేల్: రైతన్నలకు ఆధునిక వ్యవసాయంపై అవగాహన కల్పించాలన్న లక్ష్యంతో ఏర్పాటు చేసిన వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ(ఆత్మ) జిల్లాలో కనుమరుగవుతున్నది. పథకం ప్రారంభం నుంచి అరకొర సిబ్బంది, చాలీచాలని నిధులతో అలంకారప్రాయంగానే మారింది. నిధులు లేక కమిటీలు అవగాహన సదస్సులు, క్షేత్రపర్యటనలు, విజ్ఞాన యాత్రలు, కిసాన్‌మేళాలు నిర్వహించడం లేదు. రైతులకు వ్యవసాయంలో ఆధునిక పద్ధతుల గురించి అవగాహన కల్పించాల్సిన ఆత్మ (అగ్రికల్చర్ టెక్నాలజీ మేనేజ్‌మెంట్ ఏజెన్సీ) సిబ్బంది లేమి, అరకొర సిబ్బందితో అల్లాడుతోంది. జిల్లాలో పత్తి, వరి, మొక్కజొన్న అధికంగా సాగువుతుంది. కానీ ఆధునిక విధానాలపై అవగాహన లేకపోవడం వలన రైతులు సంప్రదాయ పద్ధతులనే అవలంభిస్తూ తీవ్రంగా నష్టపోతున్నారు.

ఆత్మ కార్యక్రమాల జాడేది?

ఆత్మలో భాగంగా వ్యవసాయశాఖతో పాటు దాని అనుబంధ ఉద్యానవన, పట్టుపరిశ్రమ, పశుసంవర్ధక, మత్స్యశాఖల ఆధ్వర్యంలో రైతుల కోసం అనేక రకాల కార్యక్రమాలు, సదస్సులతో శిక్షణ ఇవ్వాల్సి ఉంటుంది. రైతులకు విజ్ఞానయాత్రలు, క్షేత్రస్థాయి ప్రదర్శనలు, కిసాన్‌మేళాలు నిర్వహించి సలహాలు, సూచనలతో పాటూ అవసరమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించాలి. మారుతున్న కాలానికి అనుగుణంగా ఆధునిక టెక్నాలజీతో పాటు రైతులకు నూతన వంగడాలు, కొత్త వ్యవసాయ పరికరాలను పరిచయం చేయాలి. అవసరమైతే వారికి కొన్నిరోజుల పాటు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలి. క్షేత్ర ప్రదర్శనల నిమిత్తం రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాలకు తీసుకువెళ్లి ప్రత్యక్షంగా అన్నింటిపై అవగాహన కల్పించాల్సి ఉంటుంది. కానీ జిల్లాలో ఇవేవీ అమలుకావడం లేదు. ఏళ్ల తరబడి కొన్ని గ్రామాల్లో 'ఆత్మ'ద్వారా ఏ ఒక్క కార్యక్రమం చేపట్టకపోవడంతో రైతులు సాంప్రదాయ పద్ధతుల వైపే మొగ్గుచూపుతున్నారు. లక్షలాది రూపాయలు కేటాయిస్తున్నా ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించకపోవడం తీవ్ర ఆరోపణలకు తావిస్తోంది.

ఏడాది క్రితం వరకు భళా

గజ్వేల్‌తో పాటు సిద్దిపేట, దుబ్బాక సబ్‌డివిజన్లలో ఏడాది క్రితం వరకు 'ఆత్మ' ఆధ్వర్యంలో పలు రకాల కార్యక్రమాలు చేపట్టినా అవి కొన్ని గ్రామాలకే పరిమితమయ్యాయి. ఈ 'ఆత్మ' సౌజన్యంతో పలు గ్రామాల్లో రైతులను ఆధునిక సాంకేతిక రంగాల వైపు మళ్లించగలిగిన అధికారులు, కొన్ని గ్రామాలను పట్టించుకున్న దాఖలాలు లేవు. గజ్వేల్ సబ్‌డివిజన్ పరిధిలో అధికంగా రిమ్మనగూడ, దాతర్‌పల్లి, గిరిపల్లి, అడవిమజీద్, అలీనగర్, అంబర్‌పేట, ప్రజ్ఞాపూర్ లాంటి కొన్ని గ్రామాల్లో 'ఆత్మ' ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమాలతో పలువురు రైతులు ఆధునికతకు దగ్గరయ్యారు. కానీ మిగిలిన గ్రామాల రైతులు మాత్రం పాత పద్ధతులను అవలంభిస్తూ పెట్టుబడులు భారీగా పెడుతూ, దిగుబడులు రాక తీవ్రంగా నష్టపోతున్నారు. ప్రభుత్వ అధికారులు స్పందించి పూర్తిస్థాయిలో సిబ్బందిని నియమించాలని ప్రజలు, రైతులు కోరుతున్నారు.



పొలం పనుల్లో రైతు (ఫైల్)

సినిమాలు

సిద్దిపేట

బాలాజీ	లై
సీతారామాంజనేయ	ఫిదా
శ్రీనివాస	జయ జానకి నాయక
వెంకటేశ్వర	నేనే రాజు నేనే మంత్రి

దుబ్బాక

శ్రీనివాస	జయ జానకి నాయక

చేర్యాల

బాలాజీ	లై



ఇంటింటికీ మొక్కలను నాటి సంరక్షించాలి

• దుబ్బాక ఎంపీపీ ర్యాకం పద్మ


మొక్కలను పంపిణీ చేస్తున్న ఎంపీపీ పద్మ

దుబ్బాక: బుధవారం దుబ్బాక మండలం చిట్టాపూర్ గ్రామంలో ఇంటింటికీ పెరిటి మొక్కలను ఎంపీపీ ర్యాకం పద్మ పంపిణీ చేశారు. మొక్కలను నాటి సంరక్షించాలని ఆమె సూచించారు. హరితహారంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. కార్యక్రమంలో ఐకేపీ సీఏలు రుక్మిణి, లింగవ్వ, అంగన్‌వాడీలు జ్యోతి, జయమ్మ, గ్రామ సమైక్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మిరుదొడ్డిలో మండలస్థాయి క్రీడాపోటీలు


కబడ్డీలో తలపడుతున్న క్రీడాకారులు

మిరుదొడ్డి: మిరుదొడ్డి జడ్పీహెచ్‌ఎస్‌లో బుధవారం మండలంలోని విద్యార్థులకు క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీ రాజ మౌళి మాట్లాడారు. కబడ్డీ, వాలీబాల్, ఖో, అథ్లెటిక్స్ పోటీల్లో అండర్ 14, 17 విభాగాల్లో ఎంపికలు నిర్వహిస్తున్నామని తెలిపారు.

28న మల్లన్న ఆలయ హుండీ లెక్కింపులు

చేర్యాల: ప్రముఖ శైవక్షేత్రం కొమురవెల్లి మల్లికార్జునస్వామి ఆలయంలో 28న హుండీ లెక్కింపులు నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో రామకృష్ణారావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. భక్తులు మొక్కుబడిగా సమర్పించిన కానుకలతో పాటు ఒడిబియ్యం హుండీలు కూడా లెక్కించనున్నట్లు పేర్కొన్నారు.

విశ్వకర్మ సంఘం నూతన కమిటీ

• అధ్యక్షుడిగా శ్రీనివాస్‌చారి

మిరుదొడ్డి: మిరుదొడ్డి మండలం భూంపల్లి విశ్వకర్మ సంఘం నూతన అధ్యక్షుడిగా శ్రీనివాస్‌చారి, ఉపాధ్యక్షుడిగా చిన్న శ్రీనివాస్‌చారి, ప్రధాన కార్యదర్శిగా ప్రభాకర్‌చారి, కోషాధికారిగా కమ్మరి పాండరిచారి తదితరులను బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.


కార్యవర్గాన్ని ఎన్నుకుంటున్న సభ్యులు

'సుందరీకరణ'ను వేగవంతం చేయాలి

• రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే రామలింగారెడ్డి


సుందరీకరణ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

దుబ్బాక: దుబ్బాక రామసముద్రం చెరువు సుందరీకరణ పనులను వేగవంతం చేయాలని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, స్థానిక ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి సూచించారు. బుధవారం రామసముంద్రం సుందరీకరణ పనులను ఆయన పరిశీలించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా దుబ్బాకను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామన్నారు. దుబ్బాకను నందనవనంగా తీర్చిదిద్దడానికి కృషిచేస్తున్నామన్నారు. రామసముద్రం చెరువును మినీ ట్యాంక్‌బండ్‌గా మార్చుతామని తెలిపారు. నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలను పాటించాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ఆయన వెంట ఏఎంసీ చైర్మన్ ఎల్లారెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ సంజీవరెడ్డి, నగర పంచాయతీ కమిషనర్ బోగేశ్వర్, నాయకులు బిల్ల ప్రసాద్, రామస్వామి, నరేందర్, రాములు, స్వామి ఉన్నారు.

మహోన్నత క్షేత్రంగా అయ్యప్ప ఆలయం

• ఎమ్మెల్యే ముత్తిరెడ్డి


హైమాస్ట్ లైటన్లు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ముత్తిరెడ్డి

చేర్యాల టౌన్: చేర్యాల పట్టణానికి ఆధ్యాత్మిక శోభ సంతరింపచేస్తున్న అయ్యప్ప ఆలయం భవిష్యత్తులో మహోన్నత క్షేత్రంగా విరాజిల్లుతుందని జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని అయ్యప్ప ఆలయ ప్రారంభోత్సవం సందర్భంగా ఆయన ఆలయ ఆవరణలో హైమాస్ట్ లైట్లను ప్రారంభించి, సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఆధ్యాత్మికత ఉట్టిపడే చేర్యాల గడ్డకు మణిమకుటంలా ఆలయం వెలుగొందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆలయాభివృద్ధికి సహకారమందిస్తానన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మేడిశెట్టి శ్రీధర్, సర్పంచ్ ముస్త్యాల అరుణ, టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు అంకుగారి శ్రీధర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ బొడిగం మహిపాల్‌రెడ్డి, శబరి గిరీశా సేవాసమితి అధ్యక్షుడు తాళ్లపల్లి ఆంజనేయులు, దేశపతి రామచంద్రమూర్తి, అల్లాడి జగదీశ్వర్, చిట్టా విజయ్‌కుమార్, తడక లింగమూర్తి, మంచాల చిరంజీవులు, వంగపల్లి వెంకటేశం, టీఆర్ఎస్ ప్రచార అధికార ప్రతినిధి పుర్మ ఆగంరెడ్డి, పట్టణాధ్యక్షుడు ముస్త్యాల నాగేశ్వర్‌రావు, యూత్ పట్టణ కార్యదర్శి గోనె హరి తదితరులు పాల్గొన్నారు.

పింఛన్ విద్రోహ దినంగా సెప్టెంబర్ 1

• టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు తిరుపతిరెడ్డి పిలుపు


వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న టీపీటీఎఫ్ నాయకులు

తొగుట: సెప్టెంబర్ 1 పింఛన్ విద్రోహ దినంగా పాటించాలని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు తిరుపతిరెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం తొగుట మండలం గుడికందుల గ్రామంలో విద్రోహ దినం వాల్‌పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. నూతన పింఛన్ విధానాన్ని రద్దు చేసి, పాత విధానాన్ని పునరుద్ధరించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉన్నత పాఠశాలలకు తెలుగు, హిందీ, పీడీ పోస్టులు మంజూరు చేసి, ప్రమోషన్లు ఇవ్వాలన్నారు. ఖాళీగా ఉన్న డీవైఈవో, ఎంఈవో, జూనియర్ లెక్చరర్ పోస్టులను భర్తీ చేయాలన్నారు. అనంతరం మండలంలోని ఎల్లారెడ్డిపేట, తుక్కాపూర్, ఘనపూర్, గుడికందుల, లింగాపూర్, జప్తిలింగారెడ్డిపల్లి, వెంకట్రావ్‌పేట, చందాపూర్, లక్ష్మాపూర్, ఏటిగడ్డకిష్టాపూర్, వేములఘాట్ పాఠశాలల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పరమేశ్వర్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, నాయకులు రవీంద్రచారి, భైరారెడ్డి, రాములు, పృథ్వీధర్‌రావు, బ్రహ్మయ్య, కృష్ణమోహన్, తుకారాం, రాజు, విజయకుమార్, అంజలి తదితరులు పాల్గొన్నారు.

బలవంతంగా చందాలు వసూలు చేయొద్దు

• తొగుట సీఐ వెంకటేశం

తొగుట: వినాయక మండపాల వద్ద అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవని తొగుట సీఐ వెంకటేశం హెచ్చరించారు. బుధవారం తొగుట పోలీసుస్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన పీస్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. మండపాల పేరుతో బలవంతంగా చందాలు వసూలు చేస్తే కఠినంగా వ్యవహరించాల్సి ఉంటుందన్నారు. విగ్రహాల ఏర్పాటుకు శాశ్వత నిర్మాణాలు చేయొద్దని సూచించారు. రాత్రి పది తర్వాత పోలీసు ఉన్నతాధికారుల అనుమతి లేకుండా ఎలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించొద్దన్నారు. వినాయక విగ్రహాల ఊరేగింపులో డీజేలకు అనుమతి లేదన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఐ రంగకృష్ణ, పలు కుల సంఘాల నేతలు, ఆయా పార్టీల నాయకులు పాల్గొన్నారు.


పీస్ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న సీఐ

సుప్రీం కోర్టు తీర్పు హర్షణీయం

చేర్యాల: ట్రిపుల్ తలాక్ విధానం చెల్లబోదని ముస్లిం మహిళల జీవితాలకు భరోసా కల్పిస్తూ సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడం హర్షణీయమని బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి వంగ జయలక్ష్మి అన్నారు. బుధవారం చేర్యాలలో కార్యకర్తల సమావేశంలో ఆమె మాట్లాడుతూ, జనాభాలో 8శాతం ముస్లిం మహిళలున్నారన్నారు. అనాదిగా వస్తున్న మత ఆచారంతో ఎంతోమంది ముస్లిం మహిళలు తమ భర్తల చేతిలో అన్యాయానికి గురయ్యారన్నారు. సుప్రీం తీర్పుతో సమానత్వ హక్కు పొందనున్నారన్నారు. ముస్లిం మహిళల జీవితాలకు ప్రధాని మోదీ భరోసా కల్పించడం చరిత్రాత్మకమన్నారు.

టీఆర్ఎస్వీ నూతన కమిటీ


నియామక పత్రాన్నిస్తున్న ఏఎంసీ చైర్మన్

మిరుదొడ్డి: మిరుదొడ్డిలోని మోడల్ స్కూల్‌లో టీఆర్ఎస్వీ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా లోకం నరేష్, ఉపాధ్యక్షులుగా పూజా, నవీన్, ప్రధాన కార్యదర్శిగా నరేందర్, సంయుక్త కార్యదర్శులుగా కళ్యాణ్, మానస, సాంస్కృతిక విభాగం హరీష్, క్రీడా విభాగము శిరీష, మీడియా ఇన్‌చార్జిగా స్వప్న, కార్యవర్గ సభ్యులుగా నిహారిక, అనూష, మహేష్, సతీష్, సాయితరుణ్‌గౌడ్, రాహుల్, మనీషాలను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బాపురెడ్డి, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు లింగాల వెంకట్‌రెడ్డి, టీఆర్ఎస్వీ దుబ్బాక ఇన్‌చార్జి స్వామి, ఏఎంసీ వైస్ చైర్మన్ శ్రీనివాస్, ఎంపీటీసీలు భైరయ్య, స్వామి, నాయకులు సత్యనారాయణ, రమేష్, స్వామి, మల్లయ్య, చంద్రం తదితరులు పాల్గొన్నారు.

సామూహిక సెలవుకు టీటీయూ మద్దతు

చేర్యాల: నూతన పింఛన్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ సెప్టెంబర్ 1న చేపట్టనున్న సామూహిక సెలవుకు టీటీయూ మద్దతు ఇస్తున్నట్లు చేర్యాల మండలశాఖ అధ్యక్షుడు అంబాల వెంకటేశ్, ప్రధాన కార్యదర్శి ఉప్పల భాస్కర్, ప్రతినిధులు అచ్యుతేందర్, ఆడెపు శ్రీనివాస్, కేవీ.చారి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

పీఆర్టీయూ అధ్యక్షుడిగా వెంకట్



అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు

తొగుట: పీఆర్టీయూ తొగుట మండల అధ్యక్షుడిగా వంగ వెంకట్రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా పుల్లగూర్ల రాంచెంద్రారెడ్డి, అసోసియేట్ అధ్యక్షుడిగా రవీందర్‌రెడ్డి, మహిళా ఉపాధ్యక్షురాలిగా పద్మ, కార్యదర్శిగా ప్రసాద్, మహిళా కార్యదర్శిగా ఎన్. పద్మలను జిల్లా అధ్యక్షుడు ఇంద్రసేనారెడ్డి నియమించారు. కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు నారాయణరెడ్డి, రాంరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లారెడ్డి, జైపాల్‌రెడ్డి, రాజిరెడ్డి, లక్ష్మారెడ్డి, రమేశ్, శ్రీనివాస్‌రెడ్డి, వాసుదేవరెడ్డి, జయసింహారెడ్డి, రాజశేఖర్, సురేందర్‌రెడ్డి, ఉప్పల్‌రెడ్డి పాల్గొన్నారు.

నాలుగు నెలలుగా నల్లా లీకేజీ

- పట్టించుకోని అధికారులు
- రోడ్డు విస్తరణలో పగిలిన పైపులైను

సిద్దిపేట మున్సిపాలిటీ: సిద్దిపేట పురపాలికలో ఒకవైపు నిరంతర నీటి సరఫరా కోసం ప్రయత్నాలు జరుగుతుండగా, మరోవైపు అంతకముందు నుంచే తాగు నీటి సరఫరా జరుగుతున్న పైపులైను పగిలి సుమారు నాలుగు నెలలు అవుతున్నా అధికారులు పట్టించుకోవటం లేదు. దీంతో నీరు వృథా అవుతున్నది. ఇది పట్టణంలోని మారుమూల ప్రదేశంలో కాదు. నిత్యం వేలాది మంది ప్రయాణించే మెదక్ రోడ్డులోనిది. పట్టణంలోని పాత బస్టాండ్ నుంచి మెదక్ రోడ్డును 4 లైన్ల రహదారిగా విస్తరించిన విషయం తెలిసిందే. అందులో భాగంగా మెదక్ రోడ్డులోని కోటి లింగేశ్వరాలయ సమీపంలోని దర్గా వద్ద రోడ్డు విస్తరణ పనులు చేస్తుండగా పైపులైను పగిలిపోయింది. ఇది జరిగి 4 నెలలు కావస్తున్నది. మరమ్మతు చేపట్టకపోవడంతో నాలుగు నెలలనుంచి రోజూ నీరు లీకేజీ అయి వృథాగా పోతున్నది. స్థానికుల ఫిర్యాదు మేరకు అధికారులు తాత్కాలికంగా మరమ్మతు చేసి వదిలేయడంతో కొన్ని రోజులకే మరలా నీరు లీకేజీ అవుతోంది. బయటి నుంచి మురుగు నీరు ఆ లీకేజీ గుండా తాగు నీటిలో కలిస్తున్నది. ఆ నీటిని తాగితే ప్రజలకు వ్యాధులు ప్రబలే అవకాశం ఉంది.




విక్టరీ టాకీస్ చౌరస్తా వద్ద పైపు లీకేజీ, వృథాగా పోతున్న నీరు

మరమ్మతు చేయకుండానే రోడ్డు నిర్మాణం

నీరు వృథాగా పోతున్నా అధికారులు మాత్రం తాత్కాలిక మరమ్మతులతోనే సరిపెట్టి దానిపై నుంచే నేడో, రేపో తారు రోడ్డు కూడా వేయటానికి ఏర్పాట్లు చేస్తున్నారు. అధికారులు మరమ్మతు చేసి శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు కోరుతున్నారు.

భిక్షాటనతో 'ఐకేపీ' నిరసన



భిక్షాటన చేస్తున్న ఐకేపీ సిబ్బంది

సిద్దిపేట రూరల్: ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ ఐకేపీ మండల కార్యాలయ ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మె కొనసాగుతున్నది. నిరసనలో భాగంగా బుధవారం భిక్షాటన చేశారు. అనంతరం బాబు జగ్జీవన్‌రాం విగ్రహానికి వినతి పత్రమిచ్చారు. ప్రభుత్వం తమ డిమాండ్లను నెరవేర్చాలని సంఘం జిల్లా అధ్యక్షురాలు జ్యోతి కోరారు. కనీస వేతనంగా 18,500 ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సభ్యులు బాలనారాయణ, భాస్కర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

'సిద్దిపేట పట్టణాన్ని గ్రీన్‌సిటీగా మారుద్దాం'



మొక్కలను అందిస్తున్న కౌన్సిలర్ చిప్ప ప్రభాకర్

సిద్దిపేట కల్చరల్: హరితహారంలో భాగంగా సిద్దిపేట పట్టణాన్ని గ్రీన్ సిటీగా తీర్చిదిద్దేందుకు ప్రజలు భాగస్వాములు కావాలని 32వ వార్డు కౌన్సిలర్ చిప్ప ప్రభాకర్ అన్నారు. బుధవారం వార్డులో ఆయన ఇంటింటికీ పండ్ల మొక్కలను పంపిణీచేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు బర్ల మల్లికార్జున్, ప్రవీణ్ కుమార్, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్‌కు రైతు సంఘాల అభినందనలు

సిద్దిపేట టౌన్: సిద్దిపేట మార్కెట్ యార్డులో రైతు సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు హన్మంతరెడ్డి ఆధ్వర్యంలో సమావేశాన్ని ఏర్పాటుచేశారు. అగ్రికల్చర్ పాలసీ లీడర్‌షిప్-2017కు సీఎం ఎంపిక కావడం రాష్ట్రానికి గర్వకారణమని హన్మంతరెడ్డి, నాయకులు అన్నారు. ఈ సందర్భంగా కేసీఆర్‌కు అభినందనలు తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణానికి సంపూర్ణ మద్దతునిస్తున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు లక్ష్మీదేవిపల్లి పోతుల మల్లేశం, రాంచందర్ రావు, మహిపాల్‌రెడ్డి, కిష్టయ్య, గాల్‌రెడ్డి, రంగారెడ్డి, భూపతిరెడ్డి, ఎల్లారెడ్డి, రాంరెడ్డి, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీ నిర్మాణానికి రూ.122కోట్లు

- మంత్రి హరీశ్‌రావుకు కృతజ్ఞతలు

సిద్దిపేట కల్చరల్: సిద్దిపేట పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి రూ.122 కోట్లు మంజూరయ్యాయి. అందుకు 10వ వార్డు కౌన్సిలర్ మచ్చ వేణుగోపాల్‌రెడ్డి హర్షం వ్యక్తం చేస్తూ, నిధుల మంజూరుకు కృషి చేసిన మంత్రి హరీశ్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు. అమృత్ పథకంలో మూడు దశల్లో రూ.380 కోట్ల నిధులు పట్టణాభివృద్ధికి మంత్రి తీసుకొచ్చారన్నారు. మూడో దశలో భాగంగా రూ.122 కోట్లు మంజూరయినట్లు వెల్లడించారు. దీంతో రాష్ట్రంలోనే అమృత్ నిధులు అత్యధికంగా సిద్దిపేట పట్టణానికే వచ్చాయన్నారు. ఈ ఘనత మంత్రి హరీశ్‌రావుకే దక్కుతుందన్నారు. ఈ నిధులతో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణం కోసం దేశంలోనే తొలిసారిగా ఆధునిక విధానంలో మ్యాన్‌హోల్స్ వద్ద హెచ్‌డీపీఈ పైపులను ఉపయోగించనున్నట్లు తెలిపారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మచ్చ వేణుగోపాల్‌రెడ్డి, తదితరులు

సోలార్ టవర్ నిర్మాణం వద్దు

- చిన్నగుండవెల్లిలో నిర్మాణాన్ని అడ్డుకున్న రైతులు

సిద్దిపేట రూరల్: సిద్దిపేట మండలం చిన్నగుండవెల్లి గ్రామంలో వ్యవసాయ భూముల్లో ఏర్పాటు చేస్తున్న సోలార్ టవర్ల నిర్మాణ పనులను బుధవారం రైతులు అడ్డుకున్నారు. పంట పొలాల్లో టవర్ వేస్తున్నట్లు కనీసం ముందస్తు సమాచారం కూడా ఇవ్వలేదని రైతులన్నారు. టవర్ల నిర్మాణాలు చేయొద్దని స్థానిక ప్రజా ప్రతినిధులకు విన్నవించినా స్పందించడం లేదన్నారు. నాయకుల స్వార్థ ప్రయోజనాల కోసం రైతులను బలిచేస్తున్నారని ఆరోపించారు. భూములు కోల్పోతున్న రైతులకు నష్టపరిహారం ఇవ్వకపోవడమే కాకుండా, సమాచారమివ్వకుండానే తమ భూముల్లో టవర్ నిర్మిస్తున్నారన్నారు. తమను ఇబ్బందులకు గురిచేస్తే ఊరుకునేది లేదని, అవసరమైతే పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడుతామని రైతులు స్పష్టంచేశారు. గ్రామ పంచాయతీ పాలకులు రైతులకు అండగా నిలబడకపోతే వారికి రాజకీయ భవిష్యత్తు ఉండదని హెచ్చరించారు.



సామగ్రితో వెనుదిరుగుతున్న నిర్మాణదారులు

ఇబ్రహీంపూర్‌ను సందర్శించిన సర్పంచులు

- అభివృద్ధిని వివరించిన గ్రామ సర్పంచ్

సిద్దిపేట రూరల్: గ్రామ ప్రజల ఐక్యతతోనే అభివృద్ధి సాధ్యమైందని ఇబ్రహీంపూర్ సర్పంచ్ కుంబల లక్ష్మి అన్నారు. మెదక్ జిల్లా రామయంపేట మండల సర్పంచులు సిద్దిపేట మండలం ఇబ్రహీంపూర్ గ్రామాన్ని బుధవారం సందర్శించారు. ఇంకుడు గుంతల నిర్మాణం, మొక్కల సంరక్షణ, మరుగుదొడ్ల నిర్మాణం, వినియోగం, ఎల్‌ఈడీ బల్బుల వినియోగం, సోలార్ వీధి లైట్లు, ఇంటింటా చెత్త సేకరణ, డంప్ యార్డ్ ఏర్పాటుతో ఎరువుల ఉత్పత్తి, వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత, గ్రామంలోని పిల్లలందరిని ప్రభుత్వ బడికే పంపడం వంటి అంశాలను పరిశీలించారు. అభివృద్ధి పనులను ఉపాధి పథకం ద్వారా నిర్వహించినట్లు సర్పంచ్ వారికి వివరించారు.



డంప్ యార్డును పరిశీలిస్తున్న సర్పంచులు

విధి నిర్వహణలో నిర్లక్ష్యంవహిస్తే చర్యలు

- జిల్లా ఇన్‌చార్జి డీఎం అండ్ హెచ్‌వో ప్రవీణ్‌చందర్

నంగునూరు: విధి నిర్వహణలో నిర్లక్ష్యంవహిస్తే చర్యలు తప్పవని సిద్దిపేట జిల్లా ఇన్‌చార్జి వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్‌చందర్ హెచ్చరించారు. బుధవారం నంగునూరు సీహెచ్‌సీని ఆయన తనిఖీ చేశారు. ఆసుపత్రిలో ప్రసవాలపై దృష్టి సారించాలని సిబ్బందికి సూచించారు. నైట్ డ్యూటీల విషయంలో నిర్లక్ష్యం విడనాడాలన్నారు. కాగా, సర్పంచ్ దేవులపల్లి యాదగిరి సిబ్బంది నిర్లక్ష్యంపై ప్రవీణ్‌కు ఫిర్యాదు చేశారు. 50 పడకల ఆసుపత్రిలో పూర్తి స్థాయి సిబ్బంది లేకపోవడంతో రోగులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. వైద్య సేవలు అందేలా చూడాలని ఆయన కోరారు. కార్యక్రమంలో వైద్యాధికారి బాబు, నాగరాజు, సిద్దు, శ్రీనివాస్ పాల్గొన్నారు.



సిబ్బంది కొరతపై ఫిర్యాదు చేస్తున్న యాదగిరి

మండల స్థాయి ఎస్‌జీఎఫ్ క్రీడలు ప్రారంభం

నంగునూరు: బుధవారం నంగునూరు మండల స్థాయి ఎస్‌జీఎఫ్ క్రీడలను ఎంఈవో దేశిరెడ్డి ప్రారంభించి మాట్లాడారు. గ్రామీణ క్రీడాకారుల నైపుణ్యాన్ని వెలికితీసేందుకు ఈ క్రీడలు దోహదపడుతాయన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి హెచ్‌ఎం నరోత్తంరెడ్డి, ఉపాధ్యాయులు వెంకటయ్య, సురేందర్‌రెడ్డి, పీఈటీలు బాబు, రజిత, ప్రశాంతి, ప్రియాంక, నరేశ్, రాజు, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

కాలువ నిర్మాణానికి రైతులు సహకరించాలి

- ఎంపీపీ శ్రీకాంత్‌రెడ్డి

నంగునూరు: రైతులకు సాగు నీరందించేందుకు ప్రభుత్వం చేపడుతున్న రంగనాయక సాగర్ కుడికాలువ నిర్మాణానికి రైతులు సహకరించాలని ఎంపీపీ శ్రీకాంత్‌రెడ్డి కోరారు. మండలంలోని తిమ్మాయిపల్లిలో చేపట్టిన రంగనాయకసాగర్ కుడి కాలువ నిర్మాణ పనులను ఆయన బుధవారం పరిశీలించి మాట్లాడారు. అనంతరం మైసంపల్లి గ్రామ పంచాయతీ భవనం, తిమ్మాయిపల్లిలో రూ.10 లక్షలతో నిర్మించే శ్మశాన వాటిక, రూ.5 లక్షలతో నిర్మించే డంప్ యార్డు పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో జడ్పీ వైస్‌చైర్మన్ సారయ్య, సర్పంచులు నర్సింలు, మాజీ ఎంపీటీసీ నర్సింలు పాల్గొన్నారు.

ప్రభుత్వ కాలేజీలో ఓరియంటేషన్ కార్యక్రమం

సిద్దిపేట కల్చరల్: సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో బుధవారం ఐసీసీ, డబ్ల్యుఈసీ అంతర్గత ఫిర్యాదుల కమిటీ, మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో లెక్చరల్ డాక్టర్ సామ సువర్ణదేవి, ఐసీసీ, డబ్ల్యుఈసీ కమిటీ సభ్యులు డా.రచన, భవాని, అనురాధ, శైలజ, బేబీ రమణ, నిర్మాలకుమారి తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ భవన నిర్మాణానికి భూమి పూజ



భూమి పూజ చేస్తున్న ఎంపీపీ

చిన్నకోడూరు: చిన్నకోడూరు మండలంలోని రామునిపట్ల, సికింద్లాపూర్ గ్రామాల్లో పంచాయతీ భవన నిర్మాణానికి చిన్నకోడూరు ఎంపీపీ కూర మాణిక్యరెడ్డి భూమిపూజ చేశారు. కార్యక్రమాల్లో మాజీ ఎంపీపీ రామచంద్రం, సొసైటీ చైర్మన్ బాల్‌రెడ్డి, సర్పంచ్ లావణ్య, వెంకటేశం, ఎంపీటీసీలు భాగ్యలక్ష్మి, ఆంజనేయులు, ఏఎంసీ డైరెక్టర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

హరితహారంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలి

ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్

అక్కన్నపేట: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భా గస్వాములు కావాలని హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్ పిలుపునిచ్చారు. బుధవారం అక్కన్నపేట మండలం జనగామలో, హుస్నాబాద్ మండలం తోటపల్లి స్టేజి నుంచి జనగామ వెళ్లే దారికి ఇరువైపులా మొ క్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించేందుకు పొలాలు, ఇళ్ల వద్ద మొక్క లు నాటాలని సూచించారు. నాటిన మొక్కను సంరక్షించుకునేందుకు ప్రభుత్వం హరిత సైనికులను నియమించిందన్నారు. మొక్కల పెంపకంలో నిర్లక్ష్యం వహిస్తే నేరుగా సమాచారం ఇవ్వాలని కోరారు. అలాంటి వారిపై చర్యలు తీసుకుంటామని సూచించారు. ఎంపీపీ భూక్య మంగ, నగర పంచాయతీ చైర్మన్ సు ద్దాల చంద్రయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ లింగాల సాయన్న, వైస్ ఎంపీపీ మాదారపు రాంగోపాల్‌రావు, ఎంపీడీవో కొత్త అశోక్‌రెడ్డి, టీఆర్‌ఎస్ మండల అధ్యక్షులు మ్యాక నారాయణ, వంగ వెంకట్రాంరెడ్డి, సర్పంచులు బొడ్డు ఈశ్వర్, లోకిని యాదగిరి, ఎంపీటీసీ కాసర్ల అశోక్‌బాబు పాల్గొన్నారు.



మొక్కను నాటుతున్న ఎమ్మెల్యే సతీష్‌కుమార్

పంచాయతీ హోదా కల్పించాలి

కోహెడ: వెయ్యి మందికిపైగా జనాభా ఉన్న ఆరెపల్లి, ముత్తన్నపేట గ్రామాలకు పంచాయతీ హోదా కల్పించా లని ఆ గ్రామాల ప్రజలు ఎమ్మెల్యే సతీష్‌కుమార్, ప్రభు త్వ చీఫ్ విప్ పాతూరి సుధాకర్‌రెడ్డిని కోరారు. బుధవారం నాగసముద్రాల గ్రామంలో స్వశక్తి భవన నిర్మాణా నికి, పొరెడ్డిపల్లిలో మినీ కమ్యూనిటీ భవనం, బస్వాపూర్‌లో అదనపు తరగతి గదులు, స్వశక్తి సంఘ భవన నిర్మాణాలకు భూమి పూజ చేశారు. అనంతరం మొ్కక లు నాటారు. పొరెడ్డిపల్లిలో చెక్‌డ్యాం నిర్మాణ పనులను పరిశీలించారు. బస్వాపూర్‌లో జరిగిన సమావేశంలో స్థానికులు సమస్యలను ఎమ్మెల్యేకు వివరించారు. బస్వాపూర్‌ను నంగునూర్ మండలంలో చేర్చాలని కోరారు. మోడల్ స్కూల్ వద్ద బాలికలకు భద్రత లేదని ఫిర్యా దు చేశారు. రెవెన్యూ సిబ్బందితో ఇబ్బందులకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. నిలిచిపోయిన కో హెడ రోడ్డు పనులను పూర్తి చేయాలని కోరారు. స్పందిం చిన ఎమ్మెల్యే సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అధికారులు పద్ధతి మార్చుకోవాలని సూచించా రు. కార్యక్రమంలో ఎంపీపీ ఉప్పులస్వామి, జడ్పీటీసీ పొన్నాల లక్ష్మణ్, టీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు కర్ర శ్రీహరి, పేర్యాల దేవేందర్‌రావు, బీంరెడ్డి రాజిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ తైదల రవీందర్, సర్పంచులు పద్మ, శ్రీనివాస్, సక్రూ, ఎంపీటీసీ సభ్యులు భాగ్యలక్ష్మి, కొక్కుల రమేష్, టీఆర్‌ఎస్ మండల అధ్యక్షులు ఆవుల మహేందర్, ఎంపీడీవో శ్రీనివాస్, తహసీల్దార్ నరేందర్, ఈఓఆర్డీ మల్లికార్జున్, వివిధ శాఖల అధికారులు, టీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

బ్యాంకు రుణాలను సద్వినియోగం చేసుకోవాలి



మహిళా సంఘాలకు చెక్కును అందజేస్తున్న దృశ్యం

కోహెడ: ప్రభుత్వ బ్యాంకులు ఇస్తున్న తక్కువ వడ్డీ రుణాలను సద్వినియోగం చేసుకోవాలని టీజీబీ రీజనల్ మేనేజర్ కృష్ణయ్య సూచించారు. బుధవారం బస్వాపూర్‌లో 23 స్వశక్తి సంఘాల సభ్యులకు కోటి 28లక్షల రూపాయల విలువ చేసే చెక్కును ఎమ్మెల్యే సతీష్‌కుమార్, ఎమ్మెల్సీ పాతూరి సుధాకర్‌రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం కృష్ణయ్య మాట్లాడుతూ తమ బ్యాంకు రూ. 2,100ల కోట్లతో వ్యాపారం చేస్తోందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ఉప్పులస్వామి, జడ్పీటీసీ పొన్నాల లక్ష్మణ్, ఏపీఎం తిరుపతి, సర్పంచ్ తాటిపాముల శ్రీనివాస్, ఎంపీటీసీ కొక్కుల రమేష్, ఉప సర్పంచ్ అంజయ్య, బ్యాంకు మేనేజర్ సురేష్‌కుమార్, మహిళలు పాల్గొన్నారు.

చెట్లే జగతికి జీవనాధారం



మొక్కను నాటుతున్న ఎంపీపీ స్వామి

కోహెడ: సమస్త మానవాళికి ప్రాణవాయువు అందించే మొక్కలను పెంచి చెట్లుగా ఎదిగేట్లు చేయాలని ఎంపీపీ ఉప్పులస్వామి అన్నారు. బుధవారం సముద్రాల గ్రామంలో హరితహారంలో భాగంగా ఇంటింటికి ఎంపీపీ పండ్ల మొక్కలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజు, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండీ సర్వర్ పాల్గొన్నారు. గుండారెడ్డిపల్లిలో సర్పంచ్ కనుకయ్య మొక్కలు పంపిణీ చేశారు.

నేడు హుస్నాబాద్‌లో తీజ్ ఉత్సవాలు

హుస్నాబాద్ రూరల్: పట్టణంలో గురువారం జరగనున్న తీజ్ ఉత్సవాలకు మంత్రి హరీశ్‌రావు, ఎంపీలు కెప్టెన్ లక్ష్మీకాంతరావు, వినోద్ కుమార్, ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్ హాజరువుతున్నట్లు ఎంపీపీ భూక్య మంగ తెలిపారు. ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తీజ్ ఉత్సవాలను విజయవంతం చేయాలని ఎంపీపీ కోరారు.

ప్రభుత్వ కళాశాలల్లో నాణ్యమైన విద్య

హుస్నాబాద్ రూరల్: ప్రభుత్వ కళాశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య లభిస్తోందని నగర పంచాయతీ చైర్మన్ సుద్దాల చంద్రయ్య పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు నృత్యాలతో హంగామా చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ భూక్య మంగ, కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న చంద్రయ్య

వినాయక మండపాలకు అనుమతులు తప్పనిసరి

మద్దూరు: మండలంలో ఏర్పాటు చేసే వినాయక మండపాలకు నిర్వాహకులు తప్ప నిసరిగా అనుమతులు తీసుకోవాలని ఎస్‌ఐ వీరేందర్ సూచించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ విగ్రహాలను నిమజ్జనం చేసే రోజు తమకు సమాచారం ఇవ్వాలన్నారు. మైక్ ఏర్పాటు చేసుకోవాలనుకునే వారు చాలానా చెల్లించి పర్మిషన్ తీసుకోవాలన్నారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రశాంత వాతావరణంలో పండుగ జరుపుకోవాలని ప్రజలకు సూచించారు.

గ్రంథాలయానికి విరాళం

బెజ్జంకి: మండలంలోని గాగిల్లాపూర్‌లో బుధవారం గ్రంథాలయానికి సర్పంచ్ మాశం శ్రీనివాస్ రూ. 5వేల విరాళం అందజేశారు. గ్రామంలో యూత్ సభ్యులు గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. పుస్తక పఠనంతో మేధోశక్తి పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో యువకులు కాశం వెంకటేశం, ఆంజనేయులు, నిరంజనాచారి, రమేష్, గంగారాం పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

బెజ్జంకి: ప్రజా సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, గ్రామాల అభివృద్ధికి వేల కోట్ల రూపాయలు మంజూరు చేస్తోందని ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. బుధవారం మండలంలోని దేవక్కపల్లిలో బాల వికాస సంస్థ మాజీ సైనికుల సంక్షేమ నిధి ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంటును, గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను జ డ్పీటీసీ తన్నీరు శరత్‌రావు, ఎంపీపీ దామోదర్‌లో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలకతీతంగా అందరూ కలిసి ఉన్నప్పుడే గ్రామం అభివృద్ధి చెందుతుందన్నారు. గ్రామంలో రూ. 34లక్షలతో సీసీ రోడ్లు నిర్మించినట్లు తెలిపారు మహిలా సంఘ భవనానికి రూ.4లక్షలు, శ్మశానవాటికకు రూ. 10లక్షలు మంజూరయినట్లు తెలిపారు. మార్కెట్ కమిటీ చైర్మన్ దేవ శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ వెంకటలక్ష్మి, పార్టీ మండల అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, నాయకులు రాజయ్య, మల్లేశం, రాజిరెడ్డి సంపత్‌రెడ్డి, మల్లారెడ్డి, శ్రీనివాస్, ఎస్‌ఐ అభిలాస్, ఎంపీటీసీ లింగాల లక్ష్మణ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

తీజ్ ఉత్సవాలకు రాజ్యసభ సభ్యుడికి ఆహ్వానం

హుస్నాబాద్ రూరల్: ఈ నెల 24న హుస్నాబాద్‌లో ఎంపీపీ భూక్య మంగ ఆధ్వర్యంలో జరగనున్న తీజ్ ఉత్సవాలకు రావాలని రాజ్యసభ సభ్యులు, ఎంపీ కెప్టెన్ లక్ష్మీకాంతారావుకు బుధవారం గిరిజన నాయకులు ఆహ్వాన పత్రికను అందజేశారు. కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు కిషన్ నాయక్, భిక్షపతి, భూక్య శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నేడు డయల్ యువర్ డీఎం

హుస్నాబాద్ టౌన్: స్థానిక ఆర్టీసీ డిపో కార్యాలయంలో గురువారం ఉదయం 11నుంచి 12గంటల వరకు డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహించనున్నట్లు డిపో మేనేజర్ సదాశివరావు తెలిపారు. సమస్యలపై డిపో మేనేజర్‌తో నేరుగా మాట్లాడాలనుకునే వారు సెల్ నంబర్ 7382825930కు ఫోన్ చేయాలని ఆయన కోరారు.

తప్పుడు కేసులు ఉపసంహరించుకోవాలి

అఖిలపక్షం నాయకుల డిమాండ్



విలేకరులతో మాట్లాడుతున్న అఖిలపక్షం నాయకులు

మద్దూరు: ప్రజా సమస్యల పరిష్కరించాలని మండల సర్వసభ్య సమావేశంలో అధికారులు, ప్రజాప్రతినిధులను కోరడానికి వెళ్లిన వారిపై టీఆర్‌ఎస్ నాయకులు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టించడం భావ్యం కాదని అఖిలపక్షం నాయకులు సూచించారు. బుధవారం టీడీపీ జిల్లా అధ్యక్షుడు కొండం మధుసూదన్‌రెడ్డి, జడ్పీటీసీ మాజీ సభ్యురాలు దాసరి కళావతి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గిరి కొండల్‌రెడ్డి, జడ్పీటీసీ నాచగోని పద్మ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు సుందరగిరి భాస్కర్ విలేకరులతో మాట్లాడారు. మండలంలో నెలకొన్న సమస్యలను వివిధ రూపాల్లో నిరసన తెలుపుతూ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పరిష్కారానికి నోచుకోకపోవడంతో మండల సర్వసభ్య సమావేశంలో విన్నవించేందుకు సీపీఎం ఆధ్వర్యంలో ప్రజలు వచ్చారని తెలిపారు. ఎంపీడీవో, అధికారులకు వినతిపత్రం ఇచ్చారన్నారు. ప్రజల, ప్రజాప్రతినిధుల మధ్య చిన్న తోపులాట చోటుచేసుకోవడంతో టీఆర్‌ఎస్ నాయకులు ఉనికి కోసం తప్పుడు కేసులు పెట్టించారని మండిపడ్డారు. వెంటనే కేసును ఉపసంహరించుకోవాలని కోరారు. దీనికి పూర్తి బాధ్యత వైస్‌ఎంపీపీ లక్ష్మీనర్సింహారెడ్డి వహించాలన్నారు.

ఖాళీ సీట్ల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

బెజ్జంకి: మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో 6, 7, 8, 9 తరగతుల్లో తెలుగు మీడియంలో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీ కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆ పాఠశాల ప్రత్యేక అధికారి శ్వేత తెలిపారు. బుధవారం ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు హాస్టల్ సదుపాయం ఉన్నట్లు తెలిపారు. ఆసక్తిగల విద్యార్థులు సెప్టెంబర్ 1వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. పూర్తి వివరాలకు పాఠశాలలో సంప్రదించాలన్నారు.

గజ్వేల్‌లో సినిమాలు

సంతోష్	ఫిదా
యాదగిరి	నేనే రాజు నేనే మంత్రి
తూప్రాన్	
వెంకటేశ్వర	జయ జానకి నాయక

పీఆర్టీయూ మండల అధ్యక్షుడిగా శశిధరశర్మ



శశిధరశర్మ, వెంకటేశ్వర్‌రెడ్డి

జగదేవ్‌పూర్: పీఆర్టీయూ మండల అధ్యక్షుడిగా శశిధరశర్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో పీఆర్టీయూ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ప్రధాన కార్యదర్శిగా వెంకటే శ్వర్‌రెడ్డి, అసోసియేట్ అధ్యక్షులుగా రవికుమార్, మహిళా విభాగం ఉపాధ్యక్షురాలిగా అరవింద, కార్యదర్శిగా దుర్గారెడ్డి, మహిళా కార్యదర్శిగా అరుణ, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా వెంకటేశ్‌గౌడ్, మనోహర్‌రెడ్డి, శశికళ, జ్యోతి, స్వప్న, మండల ఆర్గనైజింగ్ కార్యదర్శులు రవీందర్, రాములు, శ్రీను, భగవాన్‌రెడ్డి, నరేశ్ ఎన్నికయ్యారు.

అందమైన రాత అందరికీ సాధ్యమే

కొండపాక: సరైన శిక్షణ పొందితే చేతి రాత అందంగా వస్తుందని తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు ఎజాస్ అహ్మద్ అన్నారు. కొండపాక మోడల్ స్కూల్‌లో చూచిరాతపై బుధవారం శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేతిరాత అందంగా ఉండేం దుకు శిక్షణ పొందాలన్నారు. రాయడం సరిగ్గా ఉంటే పరీక్షల్లో మంచి ఫలితాలు వస్తాయన్నారు. ఈ సందర్భం గా చూచిరాతపై ఎలా రాయాలో శిక్షణ ఇచ్చారు. అ నంతరం అహ్మద్‌ను కళాశాల ప్రిన్సిపాల్ వనీసా, అధ్యాపక బృందం సన్మానించారు.

సీఎం దత్తత గ్రామాల్లో చెత్తబుట్టల పంపిణి

మర్కుక్: సీఎం కేసీఆర్ దత్తత గ్రామమైన ఎర్రవల్లిలో బుధవారం చెత్తబుట్టల పంపిణీ చేశారు. గ్రామంలో పరిశుభ్రత పాటించాలని ప్రత్యేకాధికారి సురేష్‌బాబు సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ భాగ్యబాల్‌రాజు, ఎంపీటీసీ భాగ్యమ్మ వెంకటేశ్, వీడీసీ ఛైర్మన్ కిష్టారెడ్డి, వైస్‌ఛైర్మన్ తుమ్మ కృష్ణ, గ్రామ అధ్యక్షుడు మొండి భిక్షపతి, నవీన్, ఆనంద్‌చారి తదితరులు పాల్గొన్నారు.

పాత పెన్షన్ సాధన పోరాటంలో పాల్గొనాలి

టీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజులు

గజ్వేల్/రాయపోల్: పాత పెన్షన్ సాధన కోసం తలపెట్టిన పోరాటంలో ప్రతి ఉపాధ్యాయుడు పాల్గొనాలని టీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజులు పిలుపునిచ్చారు. టీటీఎఫ్ దౌల్తాబాద్ మండల అధ్యక్షుడు పర్వతం నర్సయ్య అధ్యక్షతన మండలంలోని ముబారస్‌పూర్ ఉన్నత పాఠశాలలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన పెన్షన్ విధానంతో ఉద్యోగ భద్రత లేకుండా పోయిందన్నారు. పాత పెన్షన్ కోసం సెప్టెంబర్ 1న సామూహిక సెలవు ద్వారా ప్రభుత్వానికి కనువిప్పు చేయాలన్నారు. అలాగే ఈ నెల 28న జాయింట్ యాక్షన్ కమిటీ ఆఫ్ టీచర్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరసన ర్యాలీలో పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. అనంతరం మండల కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పర్వతం నర్సయ్య, ఉపాధ్యక్షుడిగా యాదయ్య, ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్, కార్యదర్శులు రాజు, వసంతలక్ష్మి, జిల్లా కౌన్సిలర్లుగా కేశవరావు, నాగరాజు, వెంకటేశం ఎన్నికయ్యారు.

క్రీడలతో స్నేహభావం: సీఐ సతీష్

గజ్వేల్: పోలీసులు, ప్రజల మధ్య స్నేహభావాన్ని పెంపొందించేందుకు క్రీడలు దోహదం చేస్తాయని గజ్వేల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సతీష్ అన్నారు. మండలంలోని అక్కారం గ్రామంలో పోలీసులు, స్థానిక యువకులకు మధ్య ఫ్రెండ్లీ మ్యాచ్ జరిగింది. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ప్రజలకు పోలీసులంటే ఉన్న భయాన్ని దూరం చేయడానికి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఐలు కమలాకర్, ప్రసాద్, శ్రీధర్, వీరన్న, శ్రీశైలం, సర్పంచ్ అల్వాల రాజు, ఎంపీటీసీ రాజు, గ్రామ యువజన సంఘం నాయకులు బాల్‌చంద్రం, సతీష్, రాజు, సాధక్‌పాషా, నర్సింలు, ఆంజనేయులు పాల్గొన్నారు.



వాలీబాల్ మ్యాచ్‌ను ప్రారంభిస్తున్న సీఐ

చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి: జడ్పీటీసీ







క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న భాస్కర్, క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎంఈవో , ములుగులో క్రీడాకారుల ప్రతిజ్ఞ

ములుగు: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని ములుగు జడ్పీటీసీ సింగం సత్తయ్య సూచించారు. బుధవారం మండల కేంద్రంలో అండర్-14, అండర్-17 మండలస్థాయి పాఠశాలల క్రీడలను ఆయన ప్రారంభించారు. అనంతరం సత్తయ్య మాట్లాడుతూ విద్యార్థులు చదువు, క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లాకే ఆదర్శంగా నిలవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో దిలీప్‌కుమార్, హెచ్ఎంలు కల్పనాదేవీ, రాంచంద్రారెడ్డి, పీఆర్‌టీయూ మండల అధ్యక్షులు సిద్దిరాంరెడ్డి, సర్పంచ్ కైలాసం, ఏఎంసీ మాజీ ఛైర్మన్ సయ్యద్ సలీం, మండల యూత్ విభాగం అధ్యక్షుడు అంజిరెడ్డి, ఉపసర్పంచ్ కరుణాకర్‌రెడ్డి, నాయకులు భూచక్రం, ప్రవీణ్, కుమ్మరి బాల్‌రాజు, కనకయ్య, వివేకానంద పాఠశాల కరస్పాండెంట్ ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

గజ్వేల్: క్రీడలతో మానసికోల్లాసం పొందవచ్చని జీపీఎస్సీ ఛైర్మన్ గాడిపల్లి భాస్కర్ అన్నారు. బుధవారం పట్టణంలోని సాయి జీడీఆర్ పాఠశాలలో ఎంపీపీ చిన్న మల్లయ్యతో కలసి ఆయన పోటీలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని సూచించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంఈవో సునిత, కౌన్సిలర్లు బోస్, నర్సింలు, కమిషనర్ శంకర్, మైనార్టీ బాలుర రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్సిపాల్ గణేశ్‌గౌడ్, లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ అధ్యక్షుడు ఉప్పల మధు, యాదగిరి, చారి పాల్గొన్నారు.

కొండపాకలో...

కొండపాక: క్రీడలు సమైక్యతను పెంపొందిస్తాయని ఎంఈవో శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. కొండపాకలోని వేద ఇంటర్నేషనల్ స్కూల్‌లో బుధవారం అండర్ 14, అండర్ 17 బాలికల విభాగం కబడ్డీ, వాలీబాల్, ఖోఖో పోటీలు జరిగాయి. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ మండలంలోని వివిధ పాఠశాలల నుంచి 400 మంది బాలికలు ఈ పోటీల్లో పాల్గొన్నట్లు తెలిపారు. 84 మంది జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారని వివరించారు. పీడీ, పీఈటీలు మురళీధర్, లక్ష్మణ్, తోట సతీష్, రాజ్‌కుమార్, గంగాభవానీ పాల్గొన్నారు.

జగదేవ్‌పూర్‌లో...

జగదేవ్‌పూర్: మండలస్థాయి క్రీడోత్సవాలు బుధవారం మండలంలోని గొల్లపల్లి జడ్పీహెచ్ఎస్‌లో ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను ఎంఈవో ఉదయ భాస్కర్ ప్రారంభించారు.

ఆలయ పాలకవర్గాల ప్రమాణస్వీకారోత్సవం



ప్రమాణ స్వీకారం చేస్తున్న చైర్మన్, డైరెక్టర్లు

కొండపాక: మండలంలోని దుద్దెడ గ్రామ స్వయంభూ శంభు ఆలయం, వేంకటేశ్వరాలయం పాలక వర్గాలు బుధవారం ప్రమాణసీకారోత్సవం చేశాయి. నూతన కార్యవర్గం సభ్యులతో దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ శివరాజ్ ప్రమాణ స్వీకారం చేయించారు. శంభు ఆలయ ఛైర్మన్‌గా గొల్లపల్లి రామచంద్రమూర్తి, డైరెక్టర్లుగా బాలాజీ, ప్రమీల, శంకర్, వేంకటేశ్వర స్వామి ఆలయ ఛైర్మన్‌గా కమ్మరి శ్రీనివాస్, డైరెక్టర్లుగా గంగాధర్, భూమయ్య, శ్రీనివాసశర్మ ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ పెద్దంకుల శ్రీనివాస్, ఎంపీటీసీ సభ్యురాలు భూమవ్వ, సింగిల్ విండో మాజీ ఛైర్మన్ మంచాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కళాశాలకు వాటర్‌ఫిల్టర్ అందజేత

జగదేవ్‌పూర్: స్థానిక ప్రభుత్వ కళాశాలకు వస్త్ర వ్యాపారి పేర్ల సత్తయ్య, ఆయన కుమారుడు పేర్ల శ్రీనివాస్ బుధవారం వాటర్‌ఫిల్టర్‌ను అందజేశారు. వాటర్‌ఫిల్టర్ అందజేయడంపై కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బంది, విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు.

నిధుల దుర్వినియోగంపై చర్యలు తీసుకోవాలి

కొండపాక: మండలంలోని ఖమ్మంపల్లి సర్పంచ్ లక్ష్మి పంచాయతీ నిధులు దుర్వినియోగానికి పాల్పడ్డారని ఆమెపై చర్యలు తీసుకోవాలని స్థానికులు మంతూరి వేణుగోపాల్, పడిగె రాజు, గోపి, కరుణాకర్‌రెడ్డి, మల్లేశం, సాయిరెడ్డి, రాములు, కొండల్‌రెడ్డి బుధవారం అధికారులకు ఫిర్యాదు చేశారు.

మొక్కల పరిరక్షణ బాధ్యతగా తీసుకోవాలి





మేథినీపూర్‌లో మొక్క నాటేందుకు గుంత తీస్తున్న సర్పంచ్, పాములపర్తిలో మొక్కను నాటుతున్న యువకులు

కొండపాక: మొక్కలు నాటి వాటిని పరిరక్షించడం బాధ్యతగా తీసుకోవాలని మండలంలోని మేథినీపూర్ సర్పంచ్ విరుపాక లావణ్య సూచించారు. బుధవారం గ్రామంలో యువకులు హరితహారంపై సైకిల్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఇంటింటికి పూల మొక్కలను పంపిణీ చేశారు. పలుచోట్ల మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ చెట్లు లేకపోతే పర్యావరణం దెబ్బతింటుందన్నారు. యువకులు రమేశ్ రెడ్డి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు. బందారం గ్రామంలో సర్పంచ్ మల్లవ్వ పూల మొక్కలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు అయిలయ్య, గ్రామ కార్యదర్శి రజనీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పాములపర్తిలో హరితహారం

మర్కుక్: మండలంలోని పాములపర్తిలో బుధవారం హరితహారం కార్యక్రమం నిర్వహించారు. టీఆర్ఎస్వీ జిల్లా కన్వీనర్ పాండుగౌడ్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో నాయకులు కరుణాకర్, రంగా రెడ్డి, లక్ష్మణ్, సునీల్, మహేశ్ పాల్గొన్నారు.

చేబర్తిలో మొక్కల పంపిణి

మర్కుక్: మండలంలోని చేబర్తిలో బుధ వారం మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ రాంచంద్రం, సర్పంచ్ బీబీఆర్‌లు మాట్లాడారు.

స్కూల్ బస్సుల పేరిట దోపిడి

గజ్వేల్: విద్యార్థుల ప్రాణాలతో ప్రైవేటు స్కూల్ బస్సులు చెలగాటం ఆడుతున్నాయని ఏఐఎస్ఎఫ్ డివిజన్ కన్వీనర్ కానుగుల రమణాకర్ ఆరోపించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న గజ్వేల్‌లో స్కూల్ బస్సుల పేరిట దోపిడీకి పాల్పడుతున్నాయన్నారు.

ప్రశాంతంగా ఉత్సవాలు జరుపుకోవాలి

గజ్వేల్/రాయపోల్: గణేశ్ నవ రాత్రోత్సవాలను ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలని తొగుట సీఐ వెంకటేశం సూచించారు. బుధవారం రాయపోల్‌లో పీస్ కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఉత్సవాలను జరుపుకోవాలన్నారు. సమావేశంలో ఎస్ఐ నర్సింలు పాల్గొన్నారు.

మట్టి ప్రతిమలతో పలు పాఠశాలల విద్యార్థులు


చేగుంట మండలం వడియారం జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు


సంగారెడ్డిలోని ప్రభుత్వ నూతన ఉన్నత పాఠశాల విద్యార్థులు


సిద్దిపేట మండలం నాంచారుపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో..


మట్టి ప్రతిమలతో నాంచారుపల్లి ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థినులు


మట్టి విగ్రహాలతో హుస్నాబాద్‌లోని సీవీ రామన్ పాఠశాల విద్యార్థులు

వినాయక చవితి సమీపించింది. వాడవాడలా విఘ్నేశ్వరుడి ప్రతిమలు కొలువుదీరనున్నాయి. కానీ చాలా చోట్ల ప్లాస్టర్ ఆఫ్ పారిస్, పలు రసాయనాలతో తయారైన విగ్రహాలనే ఏర్పాటు చేస్తున్నారు. మట్టి గణపతికి ప్రాధాన్యం ఇవ్వాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. సమస్త జీవకోటికి ప్రాణాధారమైన నీరు, గాలి, పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిదీ. పెద్దపెద్ద విగ్రహాల తయారీకి భారీగా కెమికల్స్ వాడడం వల్ల వాటిని నిమజ్జనం చేశాక ఇబ్బందులుపడాల్సి వస్తోంది. నీరు మొత్తం కలుషితం అవుతుంది. అదే నీటిని వినియోగించడం వల్ల రోగాల బారిన పడాల్సి వస్తుంది. పూర్వం గణేశుడి విగ్రహాన్ని తయారుచేసేందుకు చెరువులు, కుంటల నుంచి మట్టి సేకరించేవారు. దీంతో మనకు తెలియకుండానే వాటి పూడిక పనులు సాగేవి. అలాగే వినాయకుడు పుట్టింది పార్వతీదేవి మేని నలుగు నుంచే కాబట్టి ఏకదంతుడిని మట్టితోనే తయారుచేసి పూజిస్తేనే తగిన ప్రతిఫలం వస్తుందని శాస్త్రాలు చెబుతున్నాయి.


చేగుంట మండలం వడియారం జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు తయారు చేసిన మట్టి వినాయకుడి విగ్రహాలు

మట్టి గణపతి..

- పర్యావరణ పరిరక్షణకు ఎకో ప్రతిమలే మేలు
- ప్లాస్టర్ ఆఫ్ పారిస్ గణనాథులతో వాతావరణ కాలుష్యం
- రసాయనాలతో తయారైన విగ్రహాలను తగ్గించాల్సిందే
- ప్రజల్లో ఇప్పుడిప్పుడే కలుగుతున్న చైతన్యం
- పలు పాఠశాలల్లో మట్టి విగ్రహాల తయారీ
- పర్యావరణహితం కోరుతున్న జనం

ప్రకృతి బహుమతి

మెదక్ అర్బన్: విఘ్నాలు తొలగించి సకల శుభాలు కలిగించే ఆది దేవుడు వినాయకుడు. భాద్రపద శుద్ధి చవితి నాడు వినాయక చవితి నిర్వహించుకుంటారు. కానీ వినాయక ఉత్సవాల్లో కొన్ని సూచనలు పాటిస్తే పండుగను పర్యావరణహితంగా నిర్వహించుకోవచ్చు. చాలామంది నిర్వాహకులు మండపాల వద్ద పెద్ద మైకులు పెట్టి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం హోదాగా భావిస్తారు. ఇలా చేయొద్దు. దీని వల్ల ధ్వని కాలుష్యం పెరుగుతుంది. రసాయన పదార్థాలతో తయారు చేసిన పెద్ద విగ్రహాల కంటే నల్ల రేగడితో తయారు చేసిన చిన్న గణపతులే మహా శ్రేష్ఠం. ప్రకృతి సహజ సిద్ధమైన మామిడి, అరటి, కొబ్బరి ఆకులు, పూలతో మండపాలను ముస్తాబు చేస్తే మరీ మంచిది. ప్లాస్టిక్ ఆఫ్ ప్యారిస్ (పీఓపీ) విగ్రహాల వల్ల మానవ మనుగడకే ముప్పు వాటిల్లుతుంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వంతో పాటు పర్యావరణ ప్రేమికులు మట్టి విగ్రహాలపై అవగాహన కల్పిస్తున్నారు. మట్టి విగ్రహాలనే ప్రతిష్ఠించాలని విద్యాసంస్థలు, స్వచ్ఛంద సంస్థలు ప్రచారంతో పాటు ఉచితంగా విగ్రహాలను అందజేస్తున్నారు.

యువతతోనే మార్పు

పీఓపీ విగ్రహాల విషయంలో యువత తమ పరిధిలో ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలి. వీటి వల్ల కలిగే నష్టాన్ని వివరించాలి. మట్టి ప్రతిమలు పెట్టేలా ప్రోత్సహించాలి. మండపాల్లో ప్లాస్టిక్ సంచులకు బదులుగా గుడ్డ సంచులు, తట్టు సంచులను వాడాలని, ప్రసాదాన్ని ఆకుదొప్పల్లో, పేపర్ ప్లేట్లలో, విస్తర్లలో అందించాలని, స్టీల్, పేపర్ గ్లాసులు వాడాలని సూచించాలి.

ఇలా తయారు చేస్తే మంచిది

మట్టి విగ్రహాల తయారీకి చెరువు మట్టి, వరి గడ్డి, వెదురు బొంగులు, జనపనార, ఉనుక, సర్వి కట్టెలు, వాటర్ కలర్లు వినియోగించాలి. చెరువు మట్టిని సేకరించి, అందులో రాళ్లు లేకుండా చేసి మెత్తని మట్టిని తీస్తారు. వరిగడ్డి, వెదురు బొంగులు, పీచు, ఉనుక, జనప నారతో కావాల్సిన ఆకృతులను (ఫ్రేమ్) తయారు చేసి అనంతరం మెత్తని మట్టిని ఆ బొమ్మ చుట్టూ అతికిస్తూ అందమైన విగ్రహాలుగా మలచవచ్చు.ఇలా తయారుచేసిన ప్రతిమలను నిమజ్జనం చేస్తే మట్టి కరిగి పోవడంతో పాటు గడ్డి, ఉనుక, జనుప నారు కుళ్లిపోతాయి. వెదురు బొంగులు నీటిపై తేలి దరికి వస్తాయి.

పీఓపీతో చాలా ముప్పు

పీఓపీ(ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్) పర్యావరణ కాల్యుష్యాన్ని పెంచే ఓ కారకం. జిప్సమ్‌ను 300 డిగ్రీల ఫారన్ హీట్ ఉష్ణోగ్రత వద్ద వేడి చేసినప్పుడు ఇది తయారవుతుంది. దీన్ని నిర్మాణ రంగంలో వాడతారు. ఎముకలు విరిగినప్పుడు, ఉపరితల కవచంగానూ ఉపయోగిస్తారు. కానీ పీఓపీతో పాటు సల్ఫర్, జిప్సమ్, పాస్పరస్ మెగ్నీషియంలాంటి మూలకాలతో తయారైన విగ్రహాల వల్ల పర్యావరణానికి పెనుముప్పు వాటిల్లుతుంది. వాటిని నిమజ్జనం చేసినప్పుడు సల్ఫేట్, క్రోమియం, అయోడైడ్, అల్యూమినియం, బ్రోమైడ్, లెడ్ అక్సైడ్, మెర్క్యూరీ సల్ఫేట్, వైట్ స్పిరిట్, ఈస్ట్ థిన్నర్, వార్నిస్, అల్యూమినియం తదితర లోహాలు నీటిలో కలుస్తాయి. ఒక్కసారిగా వందలాది విగ్రహాలను నీటిలో వేస్తే ఆమ్లతత్వం పెరిగి జలచరాలన్నీ చనిపోయే ప్రమాదం ఉంది. ఈ నీటిని తాగడం వల్ల శ్వాస, నరాలు, చర్మ, కిడ్నీ సంబంధిత వ్యాధులు వచ్చే ముప్పు ఉంటుంది.

సంరక్షిస్తేనే మనుగడ

పల్లెలకు ప్రాణాధారమైన చెరువులు రక్షించుకోవాల్సిన అవసరం ఉంది. ఇందుకోసం ప్రతీ ఒక్కరిలోనూ చైతన్యం రావాలి. సహజ రంగులు, మట్టితో తయారు చేసిన ప్రతిమలను ప్రతిష్ఠించాలి. అప్పుడు మానవాళికి మనుగడగా ఉంటుంది. దీనిపై స్వచ్ఛంద సంస్థలు, పర్యావరణ ప్రేమికులు అవగాహన కల్పిస్తూ, కొందరు విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేస్తున్నారు.

మట్టి విగ్రహాలనే కొలుద్దాం

'మట్టి గణపతులే ముద్దు అని నాలుగు సంవత్సరాల నుంచి ఏటా మట్టి వినాయక ప్రతిమలను ఉచితంగా అందజేస్తున్నాం. మట్టి విగ్రహాలపై ప్రచారం చేస్తూ అవగాహన కల్పిస్తున్నాం. మట్టితో చేసిన వినాయకులను పూజిస్తే మనకు శ్రేయస్కరం. పీఓపీ వినాయకుడిని ప్రతిష్ఠించడం వల్ల కలిగే నష్టాలను విద్యార్థులకు తెలియజేస్తున్నాం.' అని ద్వారకా చారిటబుల్ సొసైటీ చైర్మన్ బాలకృష్ణ, సిద్దార్థ విద్యా సంస్థల చైర్మన్ శ్రీనివాస్‌చౌదరి పేర్కొన్నారు.


మెదక్‌లో ఏర్పాటైన మట్టి వినాయకుడు

విద్యాసంస్థల్లో మట్టి వినాయకుడి తయారీ

చేగుంట: మండల పరిధిలోని వడియారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులంతా మట్టి వినాయకులను తయారు చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నీరజ, ఆర్ట్ టీచర్ శ్రీనివాస్, పీఈటీ అల్లి నరేశ్ పాల్గొన్నారు.

రామచంద్రాపురం: రామచంద్రాపురం కార్పొరేటర్ అంజయ్యయాదవ్ ఆధ్వర్యంలో పట్టణంలోని వార్డు కార్యాలయంలో సుమారు రెండు వందల మందికి మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. టీఆర్ఎస్ నాయకులు పరమేష్‌యాదవ్, నవీన్, శ్రీపతిరవీందర్ పాల్గొన్నారు.

హుస్నాబాద్‌రూరల్: పట్టణంలోని సీవీ రామన్ ఇంగ్లిష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు మట్టితో తయారు చేసిన విగ్రహాలతో నాగారం రోడ్డులో ప్రచారం చేపట్టారు.

సంగారెడ్డి అర్బన్ : సంగారెడ్డిలోని ప్రభుత్వ నూతన ఉన్నత పాఠశాల విద్యార్థులు మట్టి విగ్రహాలను తయారు చేశారు. హెచ్‌ఎం శ్రావణ్‌కుమార్ పాల్గొన్నారు.

పటాన్‌చెరు: పటాన్‌చెరు పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీకళాశాల విద్యార్థులు మట్టి విగ్రహాలపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. అంతకుముందు అమీన్‌పూర్ పోలీసు స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ ఆధ్వర్యంలో మట్టి వినాయకుల వాడకంపై కళాశాలలో అవగాహన కల్పించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజేంద్రప్రసాద్, కళాశాల ఉపన్యాసకులు, ఎపీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

సిద్దిపేట రూరల్ : సిద్దిపేట మండలం నాంచారుపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులు మట్టి విగ్రహలను తయారుచేశారు. హెచ్‌ఎం రవీందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు రవి, మల్లిఖార్జున్‌రెడ్డి, బాల్‌రాజు, రాజ్‌మహ్మద్ , కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

సిద్దిపేట కల్చరల్ : సిద్దిపేటలోని గౌతమ్ పాఠశాలలో మట్టి వినాయక విగ్రహాల తయారీ విధానంపై మట్టి వినాయక తయారీదారులు శాకం గారి రత్నమ్మ ఆధ్వర్యంలో శిక్షణ నిర్వహించారు. హెచ్‌ఎం విద్యాసాగర్ ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మిరుదొడ్డి: మండలంలోని భూంపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులకు మట్టివినాయకులను తయారీపై అవగాహన కల్పించారు. ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయుడు నారాయణ, ఉపాధ్యాయులు జనార్దన్‌రెడ్డి, జయప్రకాష్‌రెడ్డి, సురేశ్, గిరేందర్, భూపాల్, సత్యనారాయణ, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.


రామచంద్రాపురంలో మట్టి వినాయకులను పంపిణీ చేస్తున్న కార్పొరేటర్


పటాన్‌చెరు పట్టణంలో ప్రచారం నిర్వహిస్తున్న డిగ్రీకళాశాల విదార్థినులు



నారాయణఖేడ్ వనిత వాసవీక్లబ్ ఆధ్వర్యంలో మట్టి ప్రతిమల పంపిణి



మెదక్‌లో సిద్దార్థ్ విద్యా సంస్థల చైర్మన్ శ్రీనివాస్‌చౌదరి ఆధ్వర్యంలో పంపిణీ..


మిరుదొడ్డి మండలం భూంపల్లి జడ్పీహెచ్ఎస్‌లో మట్టి విగ్రహంతో విద్యార్థులు, టీచర్లు




మట్టిని పిసుకుతున్న చేగుంట మండలం వడియారం జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు, వడియారం విద్యార్థులు రూపొందించిన మట్టి ప్రతిమ, సిద్దిపేటలోని గౌతమ్ పాఠశాలలో తయారీ


మెదక్‌లో మట్టి ప్రతిమలను పంపిణీ చేస్తున్న ద్వారకా చారిటబుల్ సొసైటీ చైర్మన్ బాలకృష్ణ

‘బల్గేరియా ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీ-2017’విజేత?



ఎస్.మహిపాల్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

1. 2017కి గాను ‘మాలతి చందూర్’ సాహిత్య పురస్కారానికి ఎంపికైనది?
ఎ) రంగనాయకమ్మ బి) కనపర్తి వరలక్ష్మి
సి) శివరాజు సుబ్బలక్ష్మి
డి) యద్దనపూడి సులోచనరాణి

2. కమ్యూనికేషన్ రంగంలో విశిష్ట సేవలందించినందుకు ‘మార్కోని సొసైటీ జీవన సాఫల్య పురస్కారం-2017’కి ఎంపికైన ఇండో అమెరికన్?
ఎ) థామస్ కైలత్ బి) శంకర్ సుబ్రమణ్యం
సి) వెంకట్రామన్ రామకృష్ణన్
డి) పురుషోత్తందాస్ మహర్

3. ఎకనమిక్స్ ఇంటెలిజెన్స్ యూనిట్ 140 దేశాలపై నిర్వహించిన సర్వేలో 2017కిగాను అత్యంత నివాసయోగ్య నగరంగా తొలిస్థానంలో నిలిచింది?
ఎ) వాంకోవర్(కెనడా) బి) గ్జిమాసున్(చైనా)
సి) వియన్నా(ఆస్ట్రియా) డి) మెల్‌బోర్న్(ఆస్ట్రేలియా)

4. షాంఘై ర్యాంకింగ్ కన్సల్టెన్సీ 2017కిగాను ప్రకటించిన ‘అకడమిక్ ర్యాంకింగ్స్ ఆఫ్ వరల్డ్ యూనివర్సిటీ’ నివేదికలో తొలిస్థానం పొందింది?
ఎ) హార్వర్డ్ యూనివర్సిటీ(అమెరికా)
బి) సింగువా యూనివర్సిటీ(చైనా)
సి) మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (అమెరికా)
డి) టోక్యో యూనివర్సిటీ(జపాన్)

5. 2017 ఆగస్టు 17న రక్షణ శాఖ రూ.4168 కోట్లతో ఆరు అపాచీ హెలికాప్టర్ల కొనుగోలుకు ఆమోదం తెలిపింది. వీటి తయారీ సంస్థ బోయింగ్ ఏ దేశానికి చెందింది?
ఎ) ఇటలీ బి) జర్మనీ సి) అమెరికా డి) ఫ్రాన్స్

6. ‘బల్గేరియా ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీ-2017’ పురుషుల సింగల్స్ విజేత?
ఎ) పీటర్ గ్రేడ్(డెన్మార్క్) బి) లక్ష్యసేన్(ఇండియా)
సి) లిన్‌డాన్(చైనా)
డి) జ్వోనిమిర్ దుర్కిన్‌జాక్(క్రొయేషియా)

7. ఫోర్బ్స్ పత్రిక-2017కిగాను ప్రకటించిన అత్యధిక రెమ్యూనరేషన్ పొందుతున్న హీరోయిన్ల జాబితాలో తొలిస్థానం పొందింది?
ఎ) జెన్నిఫర్ లోపెజ్ బి) జెన్నిఫర్ అనిస్టోన్
సి) అలిసియ వికెందర్ డి) ఎమ్మాస్టోన్

8. ఇండియాటుడే ఇటీవల భారత ప్రధానుల సమర్థతపై ‘మూడ్ ఆఫ్ ద నేషన్’ పేరిట నిర్వహించిన సర్వేలో 33 శాతం ఓట్లతో అత్యంత సమర్థుడైన ప్రధానిగా నిలిచింది?
ఎ) అటల్ బిహారి వాజ్‌పేయి
బి) జవహర్‌లాల్ నెహ్రూ
సి) ఇందిరాగాంధీ డి) నరేంద్రమోదీ

9. మదర్సాల ఆన్‌లైన్ నమోదుకు ఇటీవల ప్రత్యేక పోర్టల్‌ను ప్రారంభించిన రాష్ట్రం?
ఎ) గుజరాత్ బి) ఉత్తరప్రదేశ్
సి) బిహార్ డి) కేరళ

10. ఇన్ఫోసిస్ ఎం.డి. విశాల్‌సిక్కా రాజీనామాతో తాత్కాలిక ఎం.డి.గా ఎవరు నియమితులయ్యారు?
ఎ) ప్రవీణ్‌రావు బి) సంజయ్ బంగా
సి) సబీర్ భాటియా
డి) విజయ్ శేఖర్ శర్మ

11. తెలంగాణలో తొలి స్మార్ట్ పోలీస్‌స్టేషన్‌ను 2017 ఆగస్టు 18న ఎక్కడ ప్రారంభించారు?
ఎ) జమ్మికుంట(కరీంనగర్) బి) బెజ్జంకి(సిద్ధిపేట)
సి) నవిపేట(నిజామాబాద్)
డి) దోమకొండ(నిజామాబాద్)

12. 2017 ఆగస్టు 19న మహిళ భద్రత కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన టోల్‌ఫ్రీ నంబరు?
ఎ) 181 బి) 1551 సి) 112 డి) 999

జి.కె. అండ్ కరెంట్ అఫైర్స్

13. ఇండియన్ కౌన్సెల్ ఆఫ్ ఫుడ్ అండ్ అగ్రికల్చర్ అందించే ‘వ్యవసాయ నాయకత్వ అవార్డు-2017’కి ఎంపికైనది?
ఎ) శివరాజ్‌సింగ్ చౌహాన్(మధ్యప్రదేశ్)
బి) నితిష్ కుమార్(బీహార్)
సి) కె.చంద్రశేఖర్‌రావు(తెలంగాణ)
డి) విజయన్(కేరళ)

14. 2017కి గాను ఫోర్బ్స్ పత్రిక ప్రకటించిన అత్యధిక ఆదాయం గల మహిళ క్రీడాకారుల జాబితాలో తొలిస్థానం పొందింది?
ఎ) సెరెనా విలియమ్స్(టెన్నిస్)
బి) మరియ మజుచిక్(చెస్)
సి) పి.వి.సింధు(బ్యాడ్మింటన్)
డి) స్మృతి మందన(క్రికెట్)

15. ‘ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్- 2017’కి ఆతిథ్యమిస్తున్న నగరం?
ఎ) కౌలాలంపూర్(మలేషియా)
బి) గ్లాస్గో(బ్రిటన్) సి) బ్యాంకాక్(థాయ్‌లాండ్)
డి) హంగ్జే(చైనా)

16. ఎవరి జయంతిని పురస్కరించుకొని ఆగస్టు 20ని ‘సద్భావన దివస్’గా నిర్వహిస్తారు?
ఎ) రవీంద్రనాథ్ ఠాగూర్ బి) రాజీవ్‌గాంధీ
సి) ఇందిరాగాంధీ డి) పండిట్ రవిశంకర్

17. భారత నౌకా దళానికి చెందిన ఆరుగురు మహిళ అధికారులు ప్రపంచ యాత్ర లక్ష్యంగా చేపట్టిన ‘నావికా సాగర్ పరిక్రమ’ ప్రాజెక్టులో ఉపయోగిస్తున్న నౌక?
ఎ) ఐఎన్‌ఎస్‌వి తరిణి
బి) ఐఎన్‌ఎస్‌వి మహదేవి
సి) ఐఎన్‌ఎస్‌వి సింధురక్షక్
డి) ఐఎన్‌ఎస్‌వి తలాష్

18. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నూతనంగా విడుదల చేయనున్న రూ.50 నోటుపై ఉన్న చిహ్నం ‘సాంస్కృతిక రథాన్ని’ ఎక్కడి నుంచి గ్రహించారు?
ఎ) జైపూర్(రాజస్థాన్) బి) హంపి(కర్ణాటక)
సి) శ్రావణబెళగొళ(కర్ణాటక) డి) పింప్రి(మహారాష్ట్ర)

19. ‘నికోలాయ్ కుదషెవ్’ ఇటీవల ఏ దేశం తరపున భారత్‌లో రాయబారిగా నియమితులయ్యారు?
ఎ) రష్యా బి) మంగోలియా
సి) కజకిస్థాన్ డి) ఇజ్రాయెల్

20. భారత్‌లో పాకిస్థాన్ నూతన హైకమిషనర్‌గా ఇటీవల ఎవరు నియమితులయ్యారు?
ఎ) అబ్దుల్ బాసిత్ బి) మలీహలోధి
సి) సొహెల్ మహమ్మద్ డి) రియాల్ షరీఫ్

21. పి.ఆర్.శేషాద్రి ఇటీవల ఏ బ్యాంక్‌కు మేనేజింగ్ డైరెక్టర్‌గా నియమితులయ్యారు?
ఎ) కెనరా బ్యాంక్ బి) లక్ష్మివిలాస్ బ్యాంక్
సి) బ్యాంక్ ఆఫ్ బరోడా డి) కరూర్ వైశ్యా బ్యాంక్

22. 2017కిగాను ‘స్పానిష్ సూపర్ కప్’ ఫుట్‌బాల్ టోర్నీ విజేత?
ఎ) రియల్ మాడ్రిడ్ క్లబ్ బి) బార్సిలోనా క్లబ్
సి) ఇంగ్లీష్ ప్రిమీయర్ క్లబ్ డి) రివర్స్ ప్లెటో క్లబ్

23. 2017 ఆగస్టులో ప్రపంచ ఆరోగ్య సంస్థ ఏ దేశాన్ని ‘పోలియో రహిత దేశం’గా ప్రకటించింది?
ఎ) సెనెగల్ బి) కాంగో
సి) సోమాలియా డి) పాకిస్థాన్

24. ‘అండర్-19 ప్రపంచ కప్ క్రికెట్ టోర్నీ-2018’కి ఆతిథ్యం ఇస్తున్న దేశం?
ఎ) ఆస్ట్రేలియా బి) న్యూజిలాండ్
సి) ఇండియా డి) శ్రీలంక

25. భారత వ్యవసాయ శాఖ 2016-17కి గాను విడుదల చేసిన గణాంకాల ప్రకారం దేశంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి(మిలియన్ టన్నుల్లో)
ఎ) 110.15 బి) 384.76 సి) 314.16 డి) 275.68

26. భారత్ ఏ దేశంతో కుదుర్చుకొన్న మేధోహక్కుల పరస్పర అవగాహన ఒప్పందాన్ని కేంద్ర కేబినెట్ ఇటీవల ఆమోదించింది?
ఎ) ఆస్ట్రియా బి) స్వీడన్ సి) ఫ్రాన్స్ డి) అమెరికా

27. హిందుస్థాన్ కాపర్ లిమిటెడ్ నూతన చీఫ్ మేనేజింగ్ డైరెక్టర్?
ఎ) సంతోష్‌శర్మ బి) మన్నెల్లి లక్ష్మీకాంతం
సి) సంజయ్‌గుప్తా డి) హర్షకుమార్ భన్వాల్

28. ఇటీవల విడుదలైన ‘ఇండియా ఎట్ 70; స్నాఫ్ షాట్ సిన్స్ ఇండిపెండెన్స్’ పుస్తక రచయిత?
ఎ) ఎన్.సి.ఉల్లేఖ్ బి) రోషెన్ దలాల్
సి) అమృతా వర్గీస్ డి) అరుంధతిరాయ్

29. మహారాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన ‘నమో యువ రోజ్‌గార్ కేంద్ర’ ప్రధాన ఉద్దేశం?
ఎ) యువ పారిశ్రామికవేత్తలకు రుణసౌకర్యం
బి) ఆర్గానిక్ కూరగాయలను తక్కువ ధరకు ప్రజలకు చేరువ చేయడం
సి) యువజన సంఘాల ఏర్పాటు ద్వారా ఐక్యత పెంపొందించడం
డి) రాష్ట్ర నిర్మాణంలో యువత నైపుణ్యాల వినియోగం

30. 2017 ఆగస్టు 18న దోమలను నిరోధించే ప్రత్యేక రైలును ప్రవేశపెట్టిన నగరం?
ఎ) ఢిల్లీ బి) బెంగళూరు
సి) చెన్నై డి) కోయంబత్తూర్

31. కేంద్రమంత్రి స్మృతి ఇరాని ప్రారంభించిన చేనేత ఉత్పత్తి, ఎగుమతి సంస్థ ‘ఒరియంట్ క్రాఫ్ట్ లిమిటెడ్’ ఏ రాష్ట్రానికి చెందింది?
ఎ) చత్తీస్‌గఢ్ బి) జార్ఖండ్ సి) మధ్యప్రదేశ్ డి) కేరళ

32. ‘ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సెల్’ 2017 ఆగస్టులో ప్రకటించిన వన్డే ర్యాంకింగ్స్‌లో తొలిస్థానం పొందిన బ్యాట్స్‌మన్?
ఎ) కేన్ విలియమ్సన్ బి) షకిబుల్ హసన్
సి) విరాట్ కోహ్లి డి) ఎవరూ కాదు

33. శ్రీలంక నేవీ చీఫ్‌గా నియమితులైన తమిళ సంతతి వ్యక్తి?
ఎ) కదిరగమర్. ఆర్ బి) డబ్ల్యూ.హెచ్.పెరెర
సి) పెరియార్ మురుగన్ డి) ట్రావిస్ సిన్నిహ్

34. ఎదగకుండా జన్మించిన శిశువుల పరిరక్షణ కోసం కృత్రిమ గర్భసంచిని రూపొందించింది?
ఎ) యూనివర్సిటీ ఆఫ్ వెస్టర్న్ ఆస్ట్రేలియా
బి) మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, అమెరికా
సి) టోక్యో యూనివర్సిటీ, జపాన్ డి) ఎ, సి

35. స్కూల్ టీచర్ల కోసం ‘మేఘశాల’ అనే మొబైల్ యాప్‌ను ప్రారంభించిన రాష్ట్రం?
ఎ) రాజస్థాన్ బి) తమిళనాడు
సి) కర్ణాటక డి) హర్యాన

క్రీడా పురస్కారాలు

36. 2017కిగాను ‘రాజీవ్‌గాంధీ ఖేల్‌రత్న, అర్జున’ అవార్డుల ఎంపిక కమిటీ చైర్మన్?
ఎ) ఎస్.కె.శర్మ బి) సి.కె.ధక్కర్
సి) మేరికోం డి) కరణం మల్లీశ్వరి

37. 2017కిగాను ‘ధ్యాన్‌చంద్, ద్రోణాచార్య’ అవార్డుల ఎంపిక కమిటీ చైర్మన్?
ఎ) మేరికోం బి) కరణం మల్లీశ్వరి
సి) అభినవ్ బింద్రా డి) పుల్లెల గోపిచంద్

38. 2017కిగాను ‘రాజీవ్‌గాంధీ ఖేల్‌రత్న’కి ఎంపికైన పారా అథ్లెట్ దేవేంద్ర ఝఝూరియ ఏ క్రీడకు చెందిన వ్యక్తి?
